15-4Pg6exHMNWJQE.qxd:15-4Pg6exHMNWJQE.qxd 1/1/02 6:10 AM Page 1





## సమ సమాజ నిర్మాణానికి మార్గదర్శి అంబేద్కర్

● టిటిడి అదనపు ఇఒ వెంకయ్య చౌదరి

తిరుమల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త ప్రతినిధి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సమ సమాజ నిర్మాణానికి మార్గదర్శమని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా సమ సమాజ పండుగగా భావించాలన్నారు. దేశ నిర్మాణంలో పౌరులు, కార్మికులు, రైతులు, మహిళలు, పీడిత వర్గాల హక్కుల పరిరక్షణలో అంబేద్కర్ కృషి అపారమని కొనియాడారు. కార్యనిర్వాహక, శాసన, న్యాయ వ్యవస్థలను బలోపేతం చేస్తూ ప్రతి ఒక్కరికి న్యాయం కలిగేలా రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. తిరుపతి మహతి కళాక్షేత్రంలో మంగళవారం ఉదయం బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను టిటిడి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే విలువలతో భారతదేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతోందన్నారు.

టిటిడి సివిఎస్ఒ కె.వి. మురళీకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ అనేక ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ ప్రజలను చైతన్య మార్గంలో నడిపించిన మహనీయుడని తెలిపారు. స్పష్టమైన ప్రణాళికతో దేశ ప్రజలకు దిశానిర్దేశం చేసిన నాయకుడని అభివర్ణించారు. ముఖ్య వక్తగా హాజరైన జర్నలిస్ట్ ఎం.సతీష్ చందర్ మాట్లాడుతూ ప్రపంచంలో అంబేద్కర్ లాంటి రాజ్యాంగ శిల్పికి లభించిన గౌరవం మరెక్కడా లేదని అన్నారు. భారత దేశానికి స్థిరమైన వ్యవస్థను అందించి దేశ భవిష్యత్తును మలిచిన మహానుభావుడని కొనియాడారు. మరో వక్తగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్య డాక్టర్ చింతకింది కాశీం మాట్లాడుతూ దేశాన్ని లౌకికవాదం, సామ్యవాదం వైపు నడిపించిన దూరదృష్టి గల నాయకుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. నీటి హక్కులు, మహిళా విద్య, సామాజిక న్యాయం వంటి అంశాల్లో ఆయన పోరాటం ఆదర్శప్రాయమని చెప్పారు.

ఈ కార్యక్రమంలో టిటిడి పాలక మండలి సభ్యురాలు పనబాక లక్ష్మీ ్ర డిప్యూటీ ఇఒ ఏ. ఆనందరాజు, టిటిడి సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ, ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు, విద్యార్థులు హాజర య్యారు. ఈ సందర్భంగా 60 మంది ఉద్యోగులకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కమ్యూనల్ అవార్డులు ప్రదానం చేశారు. అవార్డు గ్రహితలకు వెండి డాలర్‌తో పాటు అంబేద్కర్ చిత్రపటాన్ని అందించి

## కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాల నిర్వహణ

● డి.సిఎం పవన్ దిశానిర్దేశం



విజయవాడ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త ప్రతినిధి: 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించినట్లు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. మంగళగిరిలోని ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వివిధ అంశాలపై చర్చించారని, ప్రధానంగా నిడదవోలు నియోజకవర్గంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి వివరాలపై సమీక్షి ంచారన్నారు. అదే విధంగా గోదావరి పుష్కరాల నిర్వహణపై దిశానిర్దేశం చేసినట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. 2027 జూన్ 26 నుండి జూలై 7 వరకు జరిగే గోదావరి పుష్కరాలను కుంభమేళా తరహాలో వైభవంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించినట్లు మంత్రి దుర్గేష్ చెప్పారు. ఈ మహా ఉత్సవానికి సుమారు 10 కోట్ల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని అంచనా వేశామని, భక్తుల సౌకర్యాలకు, భద్రతకు పెద్ద పీట వేయాలని భావించినట్లు వెల్లడించారు. రాజమహేంద్రవరంతో పాటు గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ఘాట్ల ఆధునీకరణ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. భక్తుల కోసం ప్రత్యేక వసతులు, మంచినీరు, పారిశుద్ధం మరియు విశ్రాంతి గదుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. కోట్లాదిగా తరలివచ్చే భక్తుల భద్రతకు పెద్దపీట వేయాలని, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పవన్ కల్యాణ్ ఆదేశించారని వివరించారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నాం

- మంత్రి అచ్చెన్నాయుడు



శ్రీకాకుళం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి కాదని, అణగారిన వర్గాల తలరాతను మార్చిన మహాశక్తి అని కొనియాడారు. పేద దళిత కుటుంబం నుంచి వచ్చిన ఆయన, చదువుతోనే ఏదైనా సాధ్యమని నిరూపించారన్నారు. అందుకే ఎన్టీ రామారావు హయాంలో ఎస్సీ, బీసీ వర్గాల కోసం పెద్ద సంఖ్యలో రెసిడెన్షియల్ పాఠశాలలు స్థాపించి విద్యా విప్లవానికి నాంది పలికారని గుర్తు చేశారు. మహిళా హక్కుల కోసం అంబేద్కర్ ఆనాడే రాజ్యాంగంలో రక్షణలు కల్పించారని, దానికి కొనసాగింపుగా త్వరలోనే చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ ఎన్డీఏ ప్రభుత్వం కొత్త అధ్యాయాన్ని సృష్టించబోతోందని తెలిపారు. జిల్లాలోని సంజీవయ్య పార్కును సుందరంగా తీర్చిదిద్దుతామని, హాస్టల్ పాఠశాలల్లో మౌలిక వసతులు, స్వచ్ఛమైన మంచినీరు అందించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ రాజ్యాంగం మనకు ఎన్ని గొప్ప హక్కులు కల్పించినా, వాటిని అధికారులు, పాలకులు చిత్తశుద్ధితో అమలు చేసినప్పుడే ప్రజలకు పూర్తిస్థాయిలో మేలు జరుగుతుందని అంబేద్కర్ ఆనాడే చెప్పారని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా అనేక హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను నిర్వహిస్తూ పేదలకు అండగా నిలుస్తోందని ఆయన వివరించారు.

జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరి రెడ్డి మాట్లాడుతూ విద్యతోనే ఆత్మాభిమానం, వ్యక్తి వికాసం సాధ్యమని, ఎదుట వ్యక్తి ఆలోచనలు గౌరవించి, అటువంటి ఆలోచనలు ఆచరణలో పెట్టి వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని ఎస్పీ పేర్కొన్నారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా ఉన్న కాలంలోనే అంబేద్కర్‌కు 'భారతరత్న' దక్కిందని, ఆయన స్ఫూర్తితోనే మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత ఎన్టీఆర్ దేనని అన్నారు. జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తిని సమానంగా గౌరవించాలని కోరారు.



## అంబేద్కర్‌కు బిజెపి నేతల నివాళి

తిరుపతి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త ప్రతినిధి: డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా, సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడని తిరుపతి జిల్లా బిజెపి నాయకులు పేర్కొన్నారు. సమాజంలోని అణగారిన వర్గాలకు హక్కులు, గౌరవం తీసుకురావడంలో ఆయన చేసిన కృషి అపారమని తెలిపారు. అంబేద్కర్ జయంతి వేడుకలు తిరుపతిలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

## అంబేద్కర్ జీవితం నిత్యం పోరాటాలతోనే

● భారతరత్న, రాజ్యాంగ రూపకర్తకు కాంగ్రెస్ నేతల నివాళి

తిరుపతి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త ప్రతినిధి: అంబేద్కర్ జీవితం నిత్యం పోరాటాలు గానే సాగిందని తిరుపతి అర్బన్ జిల్లా అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబుఅన్నారు. అయినా ఏనాడు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా ఆత్మనిర్భరంతో ముందుకు సాగి ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని కొనియాడారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాంగాటి గోపాల్ రెడ్డి, ఏఐసీసీ ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ కంభంపాటి మురళీకృష్ణ, పీసీసీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిత్తూరు శివశంకర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు శివ



బాలాజీ, తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు ఆమూరి కృష్ణమూర్తి కంటిపల్లి చెంగల్రాయులు, తదితరులు పాల్గొన్నారు.



# పాతికేళ్ల కల నెరవేరిన వేళ.. 63 మందికి ఇళ్ల పట్టాలు

● కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చొరవతో పరిష్కారం

విడవలూరు (నెల్లూరు), ఏప్రిల్ 14 ప్రభాతవార్త: నెల్లూరు జిల్లా విడవలూరు మండలం ముదివర్తి గ్రామ వాసుల పాతికేళ్ల నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహాయ సహకారాలతో 63 నిరుపేద ఎస్సీ కుటుంబాలు ఇళ్ల పట్టాలు పొందాయి. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ప్రాంతానికి 'జై భీమ్ నగర్'గా నామకరణం చేయడంతో గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. మంగళవారం నిర్వహించిన పట్టాల పంపిణీ కార్యక్రమానికి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ, టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు బీద రవిచంద్ర, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హాజరయ్యారు. స్థానిక టిడిపి మరియు కూటమి పార్టీల నాయకులు ఘన స్వాగతం పలికారు.సభా వేదికపై ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన అనంతరం, ముదివర్తి గ్రామానికి చెందిన 63 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ 2004 నుండి పాలకులు మారినా పరిష్కారం కాని నివాస స్థలాల సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో పరిష్కరించారని తెలిపారు. ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఇంకా పట్టాలు రాని అర్హులందరికీ త్వరలోనే మంజూరు చేసేలా కృషి చేస్తానన్నారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పట్టాలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని, ఈ కాలనీకి 'జై భీమ్ నగర్' అని పేరు పెట్టి పేదలకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముదివర్తి గ్రామంలో సాగు కాలువల పూడికతీత, పెన్నా నది పొర్లు కట్టల మరమ్మత్తులు, సింగిల్ ఫేస్ విద్యుత్ లైన్లను త్రీఫేస్‌గా అప్‌గ్రేడ్ చేయడం వంటి అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. 22 నెలల్లో రూ.2 కోట్ల 29 లక్షల 75 వేల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను శాఖల వారీగా వివరించారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కలెక్టర్, తహసీల్దార్ తదితర అధికారులతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలోని అడ్డంకులను తొలగించి 63 మందికి పట్టాలు అందజేయడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. వేమిరెడ్డి దంపతులు ప్రభుత్వ నిధులతో పాటు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈస్టన్ ఛానల్ డిస్ట్రిబ్యూట్ కమిటీ చైర్మన్ పాశం శ్రీహరి రెడ్డి, అచ్యుత్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి. జడ్పిటిసి సభ్యులు తుమ్మల లక్ష్మయ్య, తహశీల్దార్ కె.చంద్రశేఖర్, ఎంపీడీవో నగేష్ కుమారి, చెముకుల కృష్ణ చైతన్య,బెజవాడ గోవర్ధన్ రెడ్డి, చెముకుల శ్రీనివాసులు, ఇమాం భాష మరియు కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్న చేతిలో తమ్ముడు దారుణహత్య

● నెల్లూరులో ఘోరం ● చిన్న వివాదం పెద్దదై ప్రాణాలు తీసింది



నెల్లూరు క్రైం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త: ఇద్దరు అన్నదమ్ముల మధ్య ఏర్పడ్డ చిన్న వివాదం చిలికి చిలికి గాలి వానగా మారి ఒకరి ప్రాణాలను బలి తీసుకుంది. వివరాల్లోకి వెళితే.. నెల్లూరు నగరం పొదలకూరు రోడ్డులోని ప్రగతి నగర్‌లో మంగళవారం సాయంత్రం దారుణ హత్య జరిగింది. పాత కక్షలు, క్షణికావేశం తోడై సొంత అన్నే తమ్ముడిని కత్తితో పొడిచి ప్రాణాలు తీసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. స్థానికుడైన సయ్యద్ కుర్షీద్‌కు ముగ్గురు కుమార్తెలు, నలుగురు కుమారులు. రెండో కుమారుడు సయ్యద్ ఖలీల్, మూడో కుమారుడు సయ్యద్ రఫీ మధ్య గత మూడేళ్లుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో, ఈ నెల 12వ తేదీన ఖలీల్ తన కుమారుడి ఒడుగుల వేడుకలో భాగంగా ఏర్పాటు చేసిన మ్యూజిక్ సిస్టమ్‌ను, రఫీ మద్యం మత్తులో కాలితో తన్ని వివాదం సృష్టించాడు. ఆ సమయంలో మ్యూజిక్ సిస్టమ్ యజమాని పెద్ది రాజేష్ రెడ్డితో కూడా రఫీ గొడవకు దిగాడు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో ఖలీల్, రాజేష్ రెడ్డి కలిసి రఫీ ఉంటున్న ఇంటికి వెళ్లారు. ఇంట్లో ఉండగానే రఫీని బయటకు లాక్కొచ్చి గొడవకు దిగారు. రాజేష్ రెడ్డి కర్రతో రఫీని కొట్టి గట్టిగా పట్టుకోగా, ఖలీల్ తన వెంట తెచ్చుకున్న స్టీల్ కత్తితో రఫీ ఛాతీ, పొట్ట భాగాల్లో తీవ్రంగా పొడిచాడు. రక్తపు మడుగులో పడి ఉన్న రఫీని చూసి స్థానికులు, బంధువులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అయితే అప్పటికే రఫీ మృతి చెందినట్లు 108 సిబ్బంది ధృవీకరించారు. కుమారుడిని చంపాలనే ఉద్దేశంతోనే ఖలీల్, రాజేష్ రెడ్డిలు ఈ దాడికి పాల్పడ్డారని మృతుడి తల్లి కుర్షీద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్గామిట్ట సీఐ కళ్యాణ్ రాజు ఘటన స్థలాన్ని పరిశీలించి, నిందితులు ఖలీల్, రాజేష్ రెడ్డిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## అంతరాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్ అరెస్ట్

● రూ.20 లక్షల విలువైన ఎర్రచందనం స్వాధీనం

తిరుపతి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త ప్రతినిధి: శేషాచలం అటవీప్రాంతం అన్నమయ్య జిల్లా టి. సుండుపల్లి మండలం పించా ప్రాజెక్ట్ సమీపంలో టాస్క్‌ఫోర్స్ తనిఖీల్లో అంతర్‌రాష్ట్ర స్మగ్లర్‌ను అరెస్టు చేశారు. అతని వద్ద నుండి రూ.20 లక్షలు విలువైన 10ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ,టాస్క్‌ఫోర్స్ చీఫ్ లంకెల సుబ్బ రాయుడు, టాస్క్‌ఫోర్స్ ఎస్పీ కులశేఖర్‌తో కలసి మీడియాకు వివరాలు తెలిపారు. శేషాచలం రిజర్వ్ అటవీ ప్రాంతంలో ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో ప్రత్యేక ఆపరేషన్లు నిరంతరం నిర్వహిస్తున్నారు. తనిఖీల సమయంలో అనుమానాస్పదంగా మోటార్ సైకిల్‌తో నిలబడి ఉన్న తమిళనాడు తిరుపత్తూర్ జిల్లా అంబూర్ ఎరుపారి గ్రామంకి చెందిన రామకృష్ణ (26) పట్టుబడ్డాడు. అతని వద్ద నుండి 10 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన స్మగ్లర్లతో కలిసి ముఠాగా ఏర్పడి, తమిళనాడు రాష్ట్రానికి చెందిన కూలీలను శేషాచలం అటవీ ప్రాంతాలకు పంపించి, ఎర్రచందనం చెట్లను అక్రమంగా నరికించి, తమిళనాడు మార్గం ద్వారా కర్ణాటకకు తరలిస్తున్నట్లు బయటపడిందని తెలిపారు. ఇప్పటికే అతనిపై తిరుపతి, అన్నమయ్య, కడప జిల్లాల్లో ఆరుకేసులు నమోదైనట్లు చెప్పారు. ఈ కేసులో ప్రధాన స్మగ్లర్లను అరెస్ట్ చేయడానికి దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

## కోర్టు విధుల నిర్వహణ సమర్థవంతంగా ఉండాలి

● తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు



తిరుపతి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్‌లకు చెందిన కోర్టు కానిస్టేబుళ్లతో జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు మంగళవారం సమావేశం నిర్వహించారు. కేసుల వేగవంతమైన పరిష్కారంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. 2024, 2025, 2026 సంవత్సరాలకు సంబంధించిన కోర్టు డిస్పోజల్ డేటా, ఎన్‌బిడబ్ల్యులు, పిఆర్‌సి కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. పెండింగ్ కేసులు, నాన్‌బెయిలబుల్ వారెంట్స్ త్వరితగతిన అమలు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. మోనిటెడ్ సిస్టమ్ ద్వారా కోర్టు విధుల నిర్వహణలో పారదర్శకత, సమన్వయం పెంపు అవసరమని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో కోర్టుకు సంబంధించిన వివిధ అంశాలపై సమగ్రంగా చర్చించారు. కోర్టు సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించి, ఎటువంటి లోపాలు లేకుండా అప్‌డేట్ చేయాలని తెలిపారు. పోలీసులు న్యాయవ్యవస్థతో సమన్వయంగా పనిచేసినప్పుడే ప్రజలకు త్వరితగతిన న్యాయం అందుతుందని, అందుకోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి విధులు నిర్వర్తించాలని ఎస్పీ సుబ్బరాయుడు సూచించారు. అదనపు ఎస్పీ వెంకటరావు, డిసిఆర్‌బి డిఎస్పీ రమణ పాల్గొన్నారు.

## వేగం తెచ్చిన అనర్థం.. కాల్వలోకి వాహనాలు



తిరుపతి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి నగరంలోని మంగళం మార్గంలో మంగళవారం తెల్లవారుజామున రెండు వాహనాలు వేగంగా వచ్చి ఒకదానికొకటి ప్రమాదం నుండి తప్పించుకునే ప్రయత్నంలో పక్కనే పెద్దమురికి కాలువలోకి దూసుకెళ్ళాయి. ఈ ప్రమాదంలో వాహనదారులకు దెబ్బలుగానీ, ప్రాణనష్టంగానీ జరగలేదు. తిరుపతి నుండి మంగళం వైపు వెళుతున్న యాత్రికుల వాహనం రోడ్డుపక్కన ఆగి ఉన్న ఆటోను ఢీకొనడంతో ఈప్రమాదం జరిగింది. ఓ హిజ్రాను పెళ్లి చేసుకొని జీవిస్తున్న భార్యాభర్తలు మద్యం మత్తులో డ్రైవ్ చేయడంతో ప్రమాదం జరిగిందనేది పోలీసుల కథనం.

## భార్య గొంతు కోసిన భర్త



అనంతపురం(క్రైమ్), ఏప్రిల్ 14 ప్రభాతవార్త: కట్టుకున్న భార్యనే మట్టు పెట్టాలనుకున్నాడు ఓ శాడిస్ట్ భర్త. పట్టపగలే అందరూ చూస్తుండగానే కర్కశంగా భార్య గొంతు కోశాడు. ఈ ఘోరాన్ని ఆపేందుకు అడ్డొచ్చిన స్థానికుడిపై కూడా దాడికి తెగబడ్డాడు. ఈ ఘటనలో అతనికి కూడా గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడు అక్కడి నుండి పరారయ్యాడు. బాధితురాలిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కొన్ని గంటల్లోనే నిందితున్ని పట్టుకోగలిగారు. వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని రాజీవ్ కాలనీకి చెందిన రాజేష్, తేజస్వినిలు 14 ఏళ్ల కిందట ప్రేమించి కులాంతరం వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. రాజేష్ లారీ డ్రైవర్, తేజస్విని స్థానికంగా ఉన్న ఓ బిర్యాని సెంటర్ లో సర్వర్ గా పని చేస్తోంది. వీరిద్దరి మధ్య ఇటీవలే మనస్పర్థలు నెలకొన్నాయి. దీంతో రాజేష్ మంగళవారం అక్కడికి వెళ్లి గొడవపడ్డాడు. అనంతరం స్టిక్కర్స్ కట్ చేసే చాకుతో దాడి చేసి గాయపరిచాడు. అక్కడే వున్న లక్ష్మీనారాయణ అడ్డు పడడంతో గాయాలయ్యాయి. స్థానికుల సాయంతో బ్లూకోల్ట్స్ పోలీసులు గాయపడిన ఇద్దరినీ జిల్లా సర్వజన ఆసుపత్రికి తీసికెళ్లి చికిత్స చేయించారు. ప్రమాదమేమీ లేదని డాక్టర్లు ధ్రువీకరించారు. కేసు నమోదు చేసి రాజేష్‌ను అరెస్టు చేశామని అనంతపురం త్రీటౌన్ సి.ఐ రాజేంద్రనాథ్ యాదవ్ తెలిపారు.

# పులివెందులలో డ్రగ్ నెట్‌వర్క్‌పై ఉక్కుపాదం

● గంజాయి, సారా ముఠాలో 18 మంది అరెస్ట్

● 15 కిలోల గంజాయి, నాటు సారాయి స్వాధీనం

● పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ విశ్వనాథ్



పులివెందుల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: పులివెందుల పట్టణంలో డిఎస్‌పి మురళి నాయక ఆధ్వర్యంలో పోలీసులు డ్రగ్స్ నెట్‌వర్క్ పై ఉక్కుపాదం మోపి కీలక నిందితుడి ఆటకు ముగింపు పలికారు. గంజాయి, నాటు సారాయి అక్రమ రవాణాపై పోలీసులు గట్టి చర్యలు చేపట్టారు. మొత్తం 18 మంది నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 15 కిలోల గంజాయి, 110 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌పి నచ్చికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, పులివెందుల డిఎస్పీ బి. మురళి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఈ దాడులు నిర్వహించింది. మంగళవారం స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్ నందు జిల్లా ఎస్పీ నచ్చికేత్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన డ్రగ్స్ ముఠా రట్టు వివరాలు వెల్లడించారు. డిఎస్పీ మురళి నాయక్ ఆధ్వర్యంలో అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. శ్రీరామ్, సబ్ ఇన్‌స్పెక్టర్లు మధుసూదన్ రెడ్డి, తిమోతి తదితర సిబ్బంది ఖచ్చితమైన సమాచారం మేరకు, పులివెందుల పట్టణంలోని కదిరి రింగ్ రోడ్డు సమీపంలో తనిఖీలు నిర్వహించగా, 10 మంది గంజాయి రవాణా చేస్తుండగా పట్టుబడ్డారనీ, వారి వద్ద నుండి 15 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారనీ అదే సమయంలో మరో ప్రాంతంలో 8 మంది నాటు సారాయి అమ్మకాలు చేస్తుండగా అరెస్ట్ చేసి, 110 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకున్నారన్నారు. ఈ గంజాయి నెట్‌వర్క్ అంత ప్రధాన నిందితుడు గొర్ల భరత్ యాదవ్ ఆధ్వర్యంలోనే జరిగింది. గతంలో హత్య, ఇతర కేసుల్లో భరత్ యాదవ్ రిమాండ్‌లో ఉండగా జైల్లో పరిచయమైన వ్యక్తులతో కలిసి డ్రగ్ వ్యాపారం ప్రారంభించినట్లు వెల్లడైందన్నారు. రూ.30,000 పెట్టుబడితో గంజాయి కొనుగోలు చేసి అమ్మకాలు సాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీస్ అధికారులు గట్టి నిఘా ఉంచి గంజాయి ముఠా గుట్టురట్టు చేసి నిందితులను అరెస్ట్ చేశామని ఈ నిందితులను కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు పంపనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి మురళి నాయక్, సిఐలు శ్రీరామ్, నరసింహులు, ఎస్ఐ తిమోతి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోయలపల్లిలో విషాదం

## నీటికుంటలో పడి ఇద్దరు విద్యార్థులు మృతి





యర్రగొండపాలెం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: మార్కాపురం జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. బోయలపల్లి గ్రామం శివారులో నీటి కుంటలో పడి ఇద్దరు పిల్లలు మరణించారు. ఈ ఘటన యర్రగొండపాలెం మండలం పెద్ద బొయలపల్లెలో మంగళవారం జరిగింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దబోయలపల్లి మాదిగ పాలెంకు చెందిన కొమ్ము కొండయ్య, మరియకుమారి దంపతుల కుమారుడు శశికుమార్(12), బోయలపల్లి మరియదాసు, ఏస్తేల కుమారుడు దీపన్(10) వీరిద్దరు వేసవిసెలవులు కావడంతో గ్రామానికి చెందిన నలుగురు స్నేహితులు ఆటలాడుకుంటూ సరదాగా మాదిగపాలెంకు దగ్గరలో ఉన్న అరటి తోటలోకి అరటికాయల కోసం వెళ్లారు. పొలంలో తిరుగుతు అరటి కాయలను కోసుకునే క్రమంలో పొలంలోని బురదను తొక్కారు. అక్కడే నీటి నిల్వ కోసం రైతు తవ్వుకున్న భారీ నీటి కుంట ఉండడంతో ఆ నీటి కుంట వద్దకు కాళ్ళు అంటిన మట్టిని కడుక్కునేందుకు ఇద్దరు స్నేహితులు నీటి కుంటలోకి దిగారు. నీటి కుంటలోని పట్టపై కాళ్ళు జారి ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడిపోయారు. బయటకు రాలేక ఆ ఇద్దరు చిన్నారులు ఆ నీటి కుంటలో మునిగి ప్రాణాలను వదిలేశారు. మృతుల్లో దీపన్ 4వ తరగతి, శశికుమార్ 5వ తరగతి చదువుతున్నారు. ఆ పిల్లలిద్దరూ చనిపోయిన వార్త తెలియడంతో కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని నీటి కుంటలో ఉన్న మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం యర్రగొండపాలెం ప్రభుత్వ వైద్యశాలకు తలరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పొలాలలో కుంటలను తవ్వుకునే రైతులు నీటి కుంట చుట్టు కంచెలు ఏర్పాటు చేయకపోవడంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం 15, ఏప్రిల్ 2026




# ఈపీడీసీఎల్‌లో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాఖపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

బాబా సాహెబ్ డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆ మహనీయునికి ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఘనంగా నివాళులర్పించింది. మంగళవారం ఉదయం సంస్థ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో ఉన్న డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి సంస్థ డైరెక్టర్లు టి.వి.సూర్యప్రకాష్, టి.వనజ, సంస్థ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆపరేషన్స్ టి.వి.సూర్యప్రకాష్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక భూమిక పోషించిన అంబేద్కర్ యావత్ జాతికి ఆదర్శంగా నిలిచారన్నారు. డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) 8వ పేజీలో

## పీఎం సూర్య ఘర్ పథకంతో

# ఎస్సీ, ఎస్టీ గృహాలకు 'సౌర' వెలుగులు

**విశాఖ జిల్లాలో 3,595 మంది లబ్ధిదారులకు సోలార్ ప్యానెల్స్ కేటాయింపు**
**-లబ్ధిదారులపై పైసా భారం పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత -నాబార్డ్ లోన్, కేంద్ర సబ్సిడీతో అమలవుతున్న వినూత్న పథకం : జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్**



విశాఖపట్నం ఏప్రిల్ 14, ప్రభాతవార్త

మంగళవారం చినవాల్తేరులోని రెల్లివీధిలో పథక లబ్ధిదారుడు ఆకుల సుధాకర్ గృహంపై ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్‌ను ఆయన స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, ఏపీ ఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న "పీఎం సూర్య ఘర్: ఎస్సీ-ఎస్టీ సోలరైజేషన్" పథకం విశాఖ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోందని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తెలిపారు.ఒక్కో గృహానికి 2 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సుమారు 1.1 నుండి 1.2 లక్షల రూపాయల ఖర్చు అవుతుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం 60,000 రూపాయల సబ్సిడీ అందిస్తుండగా, మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం నాబార్డ్ (చీూదీూ=ఐ) ద్వారా రుణం పొంది భరిస్తోందని తద్వారా లబ్ధిదారులకు ఇది పూర్తిగా ఉచితంగా లభిస్తుందని అన్నారు. ?2 కిలోవాట్ల ప్లాంట్ ద్వారా నెలకు సుమారు 240 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఎస్సీ, ఎస్టీలకు ప్రస్తుతం అందుతున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం యథావిధిగా కొనసాగుతుందని, ఉత్పత్తి అయిన విద్యుత్‌ను 'గ్రాస్ మీటరింగ్' ద్వారా గ్రిడ్‌కు అనుసంధానిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ ఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ్ మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాలో ఇప్పటివరకు 3,595 మంది లబ్ధిదారులను గుర్తించి, 7.19 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్‌లను కేటాయించడమైనదని. దీని కోసం మొత్తం 41.35 కోట్ల రూపాయలను వెచ్చించనున్నట్లు వెల్లడించారు.ఈ సోలార్ ప్లాంట్ల కాలపరిమితి 25 ఏళ్లు ఉంటుందని, దీనివల్ల విద్యుత్ బిల్లుల భారం తగ్గడమే కాకుండా పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈపీడీసీఎల్ అధికారులు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# విశాఖలో 'మెట్రో' జోరు...!



**-రూ.15 వేల కోట్ల ప్రాజెక్ట్‌కు ఊపిరి**
**-మూడు కారిడార్లతో తొలి దశ ప్రారంభం**

(ప్రభాతవార్త -విశాఖపట్నం)

విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్ట్‌కు సంబంధించి కీలక అప్డేట్లు వెలువడ్డాయి. నగర రవాణా సమస్యలకు దీర్ఘకాలిక పరిష్కారం చూపే ఈ ప్రాజెక్ట్ అమలుకు ప్రభుత్వం చర్యలను వేగవంతం చేస్తోంది. ప్రాజెక్ట్ మొత్తం పొడవు సుమారు 42 నుంచి 46 కిలోమీటర్ల వరకు ఉండనున్నట్లు అధికారులు తెలిపారు. దీనికి అంచనా వ్యయం సుమారు రూ.14,000 కోట్ల నుంచి రూ.15,000 కోట్ల వరకు ఉంటుందని పేర్కొన్నారు. తొలి దశలో భాగంగా 3 ప్రధాన కారిడార్లు అభివృద్ధి చేయనున్నారు. ఈ కారిడార్లు నగరంలోని ముఖ్య ప్రాంతాలను అనుసంధానించేలా ప్రణాళికలు రూపొందించారు.

**తొలి దశ 3 కారిడార్లు.. విశాఖ మెట్రో ప్రధాన కారిడార్లు మొదటి దశ...**

కారిడార్ 1: స్టీల్ ప్లాంట్ నుండి కొమ్మాది జంక్షన్ (గాజువాక, ఎన్ఏడి జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్, మద్దిలపాలెం మీదుగా) వరకు (సుమారు 31-34 కి.మీ.), కారిడార్ 2: గురుద్వారా నుండి (అక్కయ్య పాలెం, రైల్వే స్టేషన్, దాబా గార్డెన్స్ మీదుగా)పాత పోస్టాఫీస్ వరకు (సుమారు 5.55 కి.మీ.), కారిడార్ 3: తాటిచెట్లపాలెం నుండి చిన వాల్తేరు (ఆర్కేబీచ్) (సుమారు 6-6.7 కి.మీ.) వరకు ప్రతిపాదించారు.

**మూడు కారిడార్లకు 99.75 ఎకరాల భూమి సేకరించాలి...**

మూడు కారిడార్ల నిమిత్తం 99.75 ఎకరాల భూమి అవసరమని అంచనా. ఎలివేటెడ్ వయాడక్ట్, కొన్ని చోట్ల డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్లును నిర్మించాలని నిర్ణయించారు. రెండో దశలో కొమ్మాది నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు (30.67 కి.మీ) కారిడార్-4 ప్రతిపాదనలో ఉన్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం డీపీఆర్ సవరణలు, ఆర్థిక వనరుల సమీకరణ, భూమి సమీకరణ ప్రక్రియలు తుదిదశలో ఉన్నట్లు సమాచారం.

**త్వరలో పనులు ప్రారంభం..**

కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులు వచ్చిన వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఈ మెట్రో ప్రాజెక్ట్ అమలులోకి వస్తే నగర ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గడమే కాకుండా, ప్రజలకు వేగవంతమైన, సురక్షితమైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుంది. అలాగే ఉపాధి, వాణిజ్య అవకాశాలు పెరిగి నగర అభివృద్ధికి దోహదం చేస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## వాడవాడలా ఘనంగా

# డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు


8లో

# ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతోత్సవం

**నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ నిషాంతి**


8లో

# సౌరశక్తి వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలి



విశాఖపట్నం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

భారతదేశం ఎనర్జీ స్వావలంబన సాధించాలంటే ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ పిలుపునిచ్చారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాలు, పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, ఇతర దేశాలపై ఆధారపడి ఇంధన అవసరాలు తీర్చుకోవడంలో వుండే ఇబ్బందులను స్పష్టంగా చూపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సౌరశక్తి వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా హెలెన్ కెల్లర్ విజువల్లి ఛాలెంజ్డ్ స్కూల్‌లో 5 కిలోవాట్ సామర్థ్యం గల సౌర విద్యుత్ వ్యవస్థను ప్రారంభించారు. ఈ వ్యవస్థ ద్వారా ప్రతి నెల సుమారు 600 యూనిట్ల విద్యుత్ ఉచితంగా లభించడంతో 8వ పేజీలో

# అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టాలి : కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



విశాఖపట్నం ఏప్రిల్ 14, ప్రభాతవార్త

సమాజానికి మార్గదర్శకులైన భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలను, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలని జిల్లా కలెక్టర్ వీ.అభిషిక్త్ కిషోర్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా స్తానిక డాబా గార్డెన్స్ సర్కిల్ లో అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, మీూా లు విష్ణు కుమార్ రాజు, వంశీ కృష్ణ యాదవ్, పలువురు నాయకులు,అధికారులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఒక మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి, సామాజిక శాస్త్రవేత్త అని పేర్కొన్నారు. ఆయన ఒక అకడమీషియన్, సామాజిక సంస్కర్త, గొప్ప వక్త, విశిష్ట పండితుడు అని వివరించారు. ఆయన ప్రతి రంగంలో చూపిన ప్రతిభ, నిబద్ధత నేటి యువతకు ఆదర్శప్రాయమని తెలిపారు. ఏదైనా విషయం మీద కొద్దిపాటి పరిజ్ఞానంతో అభిప్రాయం వ్యక్తం చేయడం ఆయన లక్షణం కాదని, తాను అధ్యయనం చేసిన ప్రతి అంశంలో లోతైన అవగాహన సాధించి నిపుణుడిగా ఎదిగారని చెప్పారు. ప్రతి అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించి సమాజానికి మార్గదర్శకత్వం అందించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మీూా విష్ణు కుమార్ రాజు, వంశీకృష్ణ యాదవ్, ఐ=ూ వీ.విశ్వేశ్వరనాయుడు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామారావు, పలువురు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# కొంప ముంచిన ఆన్‌లైన్

**భక్తులకు ఇక్కట్లు.. అధికారులకు సిగపట్లు -ప్రతీ యేటా ఇదే తంతా..!**


8లో

# సూసైడ్ చేసుకునేందుకు వెళ్తున్న వ్యక్తిని అడ్డుకున్న పోలీసులు

**రైలు ముందు నిలబడిన వ్యక్తిని పక్కకు లాగేసిన కానిస్టేబుల్ గోవిందు..కౌన్సెలింగ్ చేసి, ఇంటికి పంపించిన కంచరపాలెం పోలీసులు**


8లో

# గీతం న్యాయకళాశాలలో అంబేద్కర్ జయంతి



విశాఖపట్నం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని, డా.బి.ఆర్. అంబేద్కర్ వారసత్వాన్ని మరియు ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక స్మారక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ఆఫ్ లా డైరెక్టర్ డాక్టర్ మౌమితా సేన్ చక్రవర్తి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆమె సభికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ విలువల పట్ల డా.అంబేద్కర్ దార్శనికతను కొనియాడారు. నేటి చట్టపరమైన, సామాజిక వ్యవస్థలో ఆయన ఆశయాల ప్రాముఖ్యతను ఆమె నొక్కి చెప్పారు. అనంతరం న్యాయకళాశాల డీన్, నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డా.ఎ.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపశిల్పిగా డాక్టర్ అంబేద్కర్ అందించిన అపారమైన సేవలను మరియు దేశ ప్రజాస్వామ్య సూత్రాలపై ఆయన చూపిన శాశ్వత ప్రభావాన్ని గుర్తుచేసుకున్నారు. స్కూల్ ఆఫ్‌లా అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఎంతో అర్థవంతంగా మరియు ఆలోచనాత్మకంగా సాగింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశించిన విధంగా సమానత్వం, న్యాయం, సమగ్రత వంటి విలువలను కాపాడతామని గీతం న్యాయ విద్యార్థులు సామూహికంగా ప్రతిజ్ఞ చేశారు. న్యాయ కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ డా.జె.ప్రతిమ రాజ్యాంగ రచనలో అంబేద్కర్ తీసుకున్న జాగ్రత్తలను, దూరదృష్టిని వివరించారు. ఈ కార్యక్రమంలో గీతం న్యాయ కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఎన్నిక




విశాఖపట్నం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు మంగళవారం విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం స్వామి వివేకానంద స్కూల్ ఆవరణలోని అసోసియేషన్ ఆఫీసులో పారదర్శకంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాల నుంచి నాయకులు హాజరై అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్‌గా నెల్లూరు జిల్లా నుండి సీనియర్ నాయకుడు అన్వర్ భాష ను,రాష్ట్ర అధ్యక్షునిగా ప్రకాశం జిల్లా నుండి పార్వత రెడ్డి కిషోర్ బాబును, ప్రధాన కార్యదర్శిగా విశాఖ నుంచి ప్రకాశం విద్యానిలయం కరస్పాండెంట్ బివి మురళి మనోహర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదనపు ప్రధాన కార్యదర్శిగా కడప జిల్లా నుండి ఏ గోపాల్ రెడ్డి, కోశాధికారిగా తూర్పుగోదావరి జిల్లా నుండి మల్లాడి రాజు, గౌరవ అధ్యక్షురాలిగా కాకినాడ జిల్లా నుండి పి వసంత, సహాయ కార్యదర్శిగా ఉత్తరాంధ్ర నుంచి సి హెచ్ విఆర్ మూర్తి, ఉత్తరాంధ్ర రీజియన్ అధ్యక్షునిగా జి ఎస్ నాయుడు లను ఎన్నుకున్నారు. అదే విధంగా ప్రతి జిల్లా నుండి ఒక్కొక్కరిని ఉపాధ్యక్షునిగా, సహాయ కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం రాష్ట్ర చైర్మన్ గా ఎన్నికైన అన్వర్ భాషా మాట్లాడుతూ సుమారు 50 సంవత్సరాల నుండి ప్రైవేట్ బడ్జెట్ స్కూల్ అసోసియేషన్ దివంగత కేవీఎస్ఎన్ మూర్తి సారధ్యంలో ఎన్నో ఉద్యమాల్లో పాల్గొందన్నారు. ఆయన లేని లోటు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఎవరూ తీర్చలేనిదని తెలిపారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షుడు పార్వత రెడ్డి కిషోర్ బాబు మాట్లాడుతూ తాను గతంలో అసోసియేషన్‌లో సుదీర్ఘ కాలం రాష్ట్ర కోశాధికారిగా, జిల్లా అధ్యక్షునిగా దివంగత కేవీఎస్ఎన్‌తో కలిసి పనిచేసే అదృష్టం కలిగిందని తెలిపారు. విశాఖ జిల్లా కార్యవర్గం జిల్లా అధ్యక్షుడు కొణతాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎం సూరిబాబు, కోశాధికారి శాంతినికేతన్ శ్రీనివాస్, అదనపు ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, పలువురు జిల్లా స్థాయి నాయకులు, రాష్ట్రస్థాయి నాయకులు,రాష్ట్రం నలుమూలల నుంచి నియోజకవర్గ స్థాయి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన వైసీపీ నాయకులు

పద్మనాభం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



పద్మనాభం గ్రామంలో ఉన్న అంబేద్కర్ పార్కులో మండల ఎస్సి సెల్ సంఘం ఆధ్వర్యంలో మంగళ వారం వైసీపీ నాయకులు అంబేద్కర్ జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కె.రాంబాబు, మండల వైసీపీ అధ్యక్షులు కె.లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ ఈర్ల రాజేశ్వరి, ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఈశ్వరరావు, సీనియర్ నాయకులు సన్యాసినాయుడు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం అంబేద్కర్ సేవలను కొనియాడారు. అలాగే పొట్నూరు, పాండ్రంగి, రెడ్డిపల్లి, బాందేవుపురం గ్రామాలలో కూడా అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. పైడిరాజు, నాగరాజు, అచ్చెన్న, ఈశ్వరరావు పాల్గొన్నారు.

## మూడవరోజు పైడా కౌశిక్ నాటకోత్సవాలు



విశాఖపట్నం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

"మమ్మల్నీ బ్రతకనియ్యండి", "దేవరాగం", వంటి నాటికలు సూపర్‌లను ఆకట్టుకుంది. మంగళవారం కళా భారతి కీర్తిశేషులు పైడా కౌశిక్ నాటకోత్సవాలలో మూ డవ రోజున అధ్యక్షులు మంతెన సత్యనారాయణ రాజు, కార్యదర్శి శ్రీరామదాస డాక్టర్ రాంబాబు, మహా రాజు పోషకులు పైడా కృష్ణ ప్రసాద్, అతిధులు ఈ పృద్వీతేజ్ ఐఏఎస్- చైర్మన్ ఏపీ ఈపీడీసీఎల్, ఎం సుదర్శన స్వామి, గౌరవ అతిథులు రోలాండ్, ఏ.నగేష్, లక్ష్మి జ్యోతి ప్రకాశనం చేసి సుభారంభం చేశారు. పృధ్వి తేజ్ ఐఏఎస్, మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కళలని కాపాడడం చాలా గొప్ప విషయమని అది కార్యాచరణ చేస్తున్న కళా భారతి కమిటీ వారందరినీ ప్రత్యేకంగా అభినందిస్తున్నానని, విశాఖపట్నం కళలకు నిలయమని కళాభారతి కళా కేంద్రమని కొనియాడారు. అధ్యక్షులు ఎంఎస్ఎన్ రాజు మాట్లాడుతూ రెండు రాష్ట్రాలు కలిసి ఉన్నప్పుడే విశాఖపట్నం కళలకు రాజధాని అయిందని అది అలాగే కొనసాగిస్తున్నామని అన్నారు. ఈ వేదిక ఎంత గొప్పది అంటే అనేకమంది కళాకారులు ఈ వేదిక మీద ప్రదర్శన ఇవ్వాలని ఉత్సాహపడుతూ ఎదురు చూస్తూ ఉంటారని అన్నారు. ప్రదర్శనకు పారితోషకం 16000 మల్టీకలర్ సర్టిఫికెట్లు అతిథులు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. సౌజన్య కళాస్రవంతి, ఉత్తరాంధ్ర వారి "దేవరాగం" రచన, దర్శకత్వం –కె.కె.ఎల్. స్వామి, బంధం విచ్ఛిన్నమయితే తల్లిదండ్రులకి వృద్ధాప్యం శాపం గా మారుతుంది. విడవకుండా కంటికి రెప్పలా కనిపెట్టుకుని ఉండే ఆ వృద్ధాప్యమే ఆ తల్లిదండ్రులకి మధుర మైన మలిదశలోని బాల్యం అవుతుంది. అని చెప్పే ఈ "దేవరాగం" నాటిక ద్వారా మంచి సందేశాన్ని తెలియ జేసేరు. కార్యదర్శి డా.రాం బాబు మాట్లాడుతూ రేపటి కార్యక్రమం రెండు నాటికలు యధావిధిగా 6:30 కే ప్రారంభమవుతాయని అందరూ ఈ మూడు రోజులు వచ్చినట్టే అధికంగా వచ్చి ఆనందించి ప్రోత్స హించాలని, ప్రతిరోజూ తీసే లాటరిలో బహుమతులు పొంది ప్రసాదాలు తీసుకొని వెళ్లవలసిందిగా కోరారు.

## తలనొప్పిని నిర్లక్ష్యం చెయ్యొద్దు

### హెడేక్ క్లినిక్ ప్రారంభోత్సవంలో కేర్ వైద్యులు




ఆరిలోవ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

తలనొప్పిని నిర్లక్ష్యం చేస్తే అది మనిషి ఆలోచన సరళిని ఇబ్బంది పెట్టి మనశ్శాంతికి భంగం కలిగిస్తుం దని కేర్ ఆసుపత్రి వైద్యులు పేర్కొన్నారు. ఈ ఈ మేరకు మంగళవారం ఆరిలోవ హెల్త్ సిటీలో ఉన్న కేర్ ఆసుపత్రి ప్రాంగణంలో హెడేక్ క్లినిక్ కు ప్రారంభోత్సవం చేశారు. తలనొప్పి రావడానికి కారణాలు, తగ్గించుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలు మొదలైనవి తెలియజేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా ఉద్యోగ వయస్సులో ఉన్నవారిలో జీవనశైలి మార్పులు, ఒత్తిడి పెరుగుదలతో తలనొప్పి కేసులు గణనీయంగా పెరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో, కేర్ హాస్పిటల్స్ విశాఖపట్నంలో ప్రత్యేక హెడేక్ క్లినిక్ ప్రారంభించినట్లు ప్రకటించారు. తలనొప్పి చికిత్సలో తాజా మార్పులు, ముందస్తు పరీక్షల ప్రాముఖ్యతపై కేర్ వైద్య నిపుణులు డాక్టర్ కిషోర్ బాబు, డాక్టర్ ఆదిత్య, డాక్టర్ అవినాష్ జడ, డాక్టర్ మోహన్, డాక్టర్ సందీప్ తలారి, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ రాజేష్ పూసర్ల వివరించారు.

## ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

ఆరిలోవ ఏప్రిల్ 14 ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మాల మహానాడు అధ్యక్షులు దద్దిమ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం ఆరిలోవ పరిసర ప్రాంతాల్లో ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాత్రికొండ ధర్మారావు, తురకపూడి బాలస్వామి, పట్టా నూకరాజు, పారిపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీలో ఘనంగా డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాఖపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ శిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్ భారతదేశా నికి చేసిన అమూల్యమైన సేవలు చిరస్మరణీయమని, దేశానికి ప్రజాస్వామ్య పునాది వేసిన మహోన్నత వ్యక్తి అని, ఆయన రూపొందించిన భారత రాజ్యాంగం అందరికీ మార్గదర్శ కంగా నిలిచిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు పీఎం సత్యవేణి, డివి రమణమూర్తి, ఎస్ఎస్ వర్మ, పి నల్లన్నయ్య , జోనల్ కమిషనర్ బి.రాము , అధికారులు, ఉద్యోగులు, సంఘ నాయకులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన అమూల్య సేవలు చిరస్మరణీయమన్నారు. జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు ,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొంప ముంచిన ఆన్‌లైన్

సింహాచలం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

సింహాచలం చందనోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా భావించిన అధికార యంత్రాంగం వారం రోజులు ముందుగానే ఏర్పాట్లన్నీ 90 శాతం పూర్తి చేసి ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలో ఆన్లైన్ టికెట్ల విక్రయాలలో చోటుచేసుకున్న సాంకేతిక లోపం అధికారులను ఊపిరాడకుండా చేయడమేకాదు.. అభాసుపాలు చేసి కొంపముంచింది. ఈనెల 11న రాష్ట్ర మంత్రుల సాక్షిగా లాంఛనంగా ప్రారంభించి 12వ తేదీ నుండి ఆన్లైన్లో అందు బాటులో ఉంచుతామని ప్రకటించిన నేపథ్యంలో రెండు రోజులు గడిచినా టిక్కెట్లు మాత్రం భక్తులకు అందుబాటులోకి రాలేదు. మూడవ రోజు మమ అనిపించేలా ఇలా ఓపెనై.. అలా ఆగిపోయాయి. ఆన్లైన్ టికెట్ల విక్రయాల్లో సాంకేతిక లోపాలు కొత్తేమీ కాకపోయినా ఈసారి మరింత ఇబ్బందికరంగా తయార య్యాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు 70 శాతం టికెట్లు ఆన్లైన్‌లోనే ఇవ్వాలన్న నిబంధన భక్తులకు ఇక్కట్లను.. అధికార గణానికి సిగపట్లను తెచ్చిపెట్టింది. రెండు రోజులుగా జిల్లా అధికార యంత్రాంగమంతా రాష్ట్రస్థాయిలో కసరత్తు చేస్తున్నా ఫలితం లేకపోవడంతో దేవస్థానంపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. ఆన్ లైన్లో టిక్కెట్లు అందుబాటులోకి రాకపోవటంతో భక్తులు బ్యాంకుల ముందు బారులుతీరే పరిస్థితి నెలకొంది. బ్యాం కులకు పరిమిత సంఖ్యలో టిక్కెట్లను ఇవ్వడంతో నిమిషాల వ్యవధిలోనే రోజువారి కోటా పూర్తయిపోతోంది. ఈనేపథ్యంలో మంగళవారం పరిస్థితి మరింత గందరగోళంగా మారిపోయింది. బ్యాంకుల వద్ద భక్తులు తోపులాటలకు దారితీయడమే కాకుండా ఒకసమయంలో కొట్టుకున్నారు. భక్తుల అరుపులు, కేకలతో బ్యాంకు పరిసరాలు మారుమోగాయి. మేనేజర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. మండుటెండలో బారులుతీరిన భక్తులు తీవ్ర నిరాశకు గురవడమే కాకుండా అధికార యంత్రాంగంపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేసే పరిస్థితులు దాపురించాయి. ఒకవైపు ఆన్ లైన్‌లో సాంకేతిక లోపాన్ని సరిచేయడానికి ఉన్నతస్థాయిలో కసరత్తు చేస్తూనే మరోవైపు టికెట్ల ముద్రణ చేసి బ్యాంకులకు అందించే పనిలో దేవస్థానం యంత్రాంగం తలమునకలవు తోంది. ఆన్‌లైన్ టిక్కెట్ల వ్యవహారం వారం రోజులు ముందుగానే మొదలు పెట్టడం వలన ఈ పరిస్థితులకు కాస్తా ఊరటనిస్తోంది. శ్రీమహావిష్ణువు వరాహ నరసింహ అవతారాల కలయికతో అవతారమెత్తడానికి బాలభక్తుడైన ప్రహ్లాదుడు కృతయుగంలో ఎన్ని కష్టాలు పడ్డాడో మనకు క్షేత్ర మహాత్మ్యం చెబుతోంది. అటువంటిది విలక్షణమైన ఆ స్వామివారి నిజరూపాన్ని దర్శించాలంటే కలియుగంలో ఈమాత్రం కష్టాలు భక్తులకు తప్పవేమో..! ఏమో..! ఓం నమో నారాయణాయ.. !

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో పలు సేవా కార్యక్రమాలు



ఆరిలోవ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు స్థానిక 11వ వార్డు గాంధీనగర్ అంబేద్కర్ యువజన సేవా సంఘం పర్యవేక్షణలో గ్రామ అధ్యక్షులు కాకి గంగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా వెలగపూడి ప్రతాపరుద్ర హాజరయ్యారు. అనంతరం ఆయన నాయకులు, కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా బాల బాలికలకు సుమారు 150మందికి పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. సుమారు 300 మందికి అల్పాహారం ఏర్పాటు చేశారు. సుమారు 100 మంది వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ నాయకులు, అంబేద్కర్ యువజన సేవా సంఘం ప్రధాన కార్యదర్శి కుందిరి కృష్ణ, కుందూరు శీను, పార్టీ ఇన్చార్జ్ రాగతి అచ్యుత రావు, మూది అప్పారావు, పక్కల ఎల్లజీ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

### తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు

ఆరిలోవ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక 12వ వార్డు పెదగదలి జంక్షన్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు విశాఖ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరు గోవింద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో సమానత్వం న్యాయం కోసం అంబేద్కర్ చూపిన బాట అందరికీ మార్గదర్శకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఒమ్మి సన్యాసిరావు, గాడి సత్యం, ఒమ్మి అప్పలరాజు, మద్దిల రాజశేఖర్, దువ్వి సంతోష్, పొతిన భరత్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జన్మస్థలం పాండ్రంగి అభివృద్ధికి అందరూ భాగస్వామ్యం కావాలి



పద్మనాభం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జన్మస్థలం పాండ్రంగి గ్రామం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి వి ఎన్ మాధవ,భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కోరారు. వారు మంగళ వారం పాండ్రంగి గ్రామంలో అనారోగ్యం, వయస్సు పైబడి మంచానికే పరిమితమైన భీమిలి మాజీ ఎమ్మెల్యే అప్పలనర్సింహరాజును పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు పాండ్రంగి బ్రిడ్జి పనులను,గత ప్రభుత్వం అసంపూర్ణంగా నిర్మించిన అల్లూరి మ్యూజియంను, నిర్మాణంలో ఉన్న భరతమాత ఆలయ నిర్మాణాలను పరి శీలించారు. అనంతరం కుద్రపల్లి గ్రామంలో నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అల్లూరి స్ఫూర్తిని పెంచేలా పాండ్రంగి గ్రామాన్ని కోట్ల రూపాయలతో అందంగా తీర్చిదిద్దితారని అన్నారు. జూలై నాలుగికి భరతమాత ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేస్తారన్నారు. అలాగే రామరాజు అడిగిన మేరకు గ్రామంలో ఉన్న కోనేరును అభివృద్ధి చేసి దేశంలో ఉన్న విప్లవ కారుల విగ్రహాలను ఏర్పాటు చేస్తారన్నారు. అలాగే చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాంతాలు కలిగిన పద్మనాభం మండలాన్ని పర్యాటకంగా అభివృద్ధికి చర్యలు తీసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు రమణ, జెడ్పీటీసీ వెంకటప్పుడు, నాయకులు దాము,రామరాజు, పిఎసిఎస్ చైర్మన్ శ్రీను,మహంతి రమణ,గాడు నారాయణ పాల్గొన్నారు.

## ఈపీడీసీఎల్‌లో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

7వ పేజీ తరువాయి ..

టి.వనజ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాతగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, న్యాయశాస్త్ర కోవిదుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప సంఘ సంస్కర్తగా అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె.వి.రామకృష్ణ ప్రసాద్, చీఫ్ జనరల్ మేనేజర్లు డి.సుమన్ కళ్యాణి, బి.అశోక్ కుమార్, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వాడవాడలా ఘనంగా ..

విశాఖపట్నం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పలు ప్రాంతాల్లో జరిగిన డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గం అనేక ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు ఎమ్మెల్యే వంశీకృష్ణ వేశారు. అంబేద్కర్ ఆశయ సాధన, సమ సమాజ అభివృద్ధి కోసం, తాను చూపించిన మార్గం మాకు శరణ్యం అని ఎమ్మెల్యే తెలిపారు. సీతంపేట కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీనత వర్గాల ఆశా జ్యోతి, భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయ సాధనకు కలిసి పని చేస్తామని తెలియజేశారు కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. 31వ పరిధిలో ఉన్న ఎల్ఐసి బిల్డింగ్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు. 32 వార్డు పరిధిలో భీమ్ నగర్ గ్రామ కమిటీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రంగవల్లులను తిలదించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు కార్యక్రమంలో స్థానిక గ్రామ కమిటీ పెద్దలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు. 30 వార్డ్‌లో మాజీ కార్పొరేటర్ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, టిడిపి ఇన్చార్జి సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీల్ చైర్స్‌ను 7 గురుకు అందజేశారు. అనంతరం డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలను పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాత యొక్క సమాజ అభివృద్ధికి అంబేద్కర్ కృషిని తెలియజేశారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు. 29 వార్డులో పెంట వీధి వద్ద 2 లక్షల నిధులతో నిర్మించిన షెడ్ ను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్థానిక కూటమి నేతలతో కలసి ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల ఆకాంక్ష మేరకు అనేక అభివృద్ధి పనులు చేపట్టామని, అదేవిధంగా వార్డులో మరిన్ని కార్యక్రమాలు చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు. 36 వార్డు లో ఏవిఎన్ కాలేజీ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, టిడిపి ఇన్చార్జి సుధాకర్ పూలమాల వేసిన వాళ్ళకి అర్పించారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనడం ఎంత సంతోషంగా ఉందని తెలియజేశారు. అంబేద్కర్ ఆశయాలు, వారు చూపించిన మార్గం మాకు ఎంతో ఆదర్శం అనే తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

గాజువాక,ఏప్రిల్ 14,ప్రభాతవార్త



గాజువాక ఆర్టీసీ డిపో వద్ద మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐఎన్‌టీయూసీ ప్రధానకార్యదర్శి భోగవిల్లి నాగభూషణం పాల్గొని ప్రసంగించారు. అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, ఆయన రాసిన రాజ్యాంగం వల్లనే దేశంలో అణగారిన వర్గాలకు, కార్మికులకు హక్కులు లభిస్తున్నాయని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీలో జాతీయ అగ్నిమాపక దినోత్సవం నిర్వహణ

### పోస్టర్, కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



జీవీఎంసీ పరిధిలో అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన అత్యవసరమని, సేఫ్ స్కూల్, సేఫ్ హాస్పిటల్ అండ్ ఫైర్ సేఫ్టీ సొసైటీ" లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టా మని, సంబంధిత పోస్టర్లను, కరపత్రాలను అన్ని సచివాల యాలకు సరఫరా చేసి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ఫైర్ ప్రివెన్షన్ వింగ్ ఆధ్వర్యంలో జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు పీఎం.సత్యవేణి, డి.వి. రమణమూర్తి ఎస్ .ఎస్.వర్మ ,పి నల్లనయ్య, జోనర్ కమిషనర్ బి రాము , రీజనల్ ఫైర్ ఆఫీసర్ సిహెచ్. కృపావరం లతో కలిసి జాతీయ అగ్నిమాపక దినోత్సవ కార్యక్రమం నిర్వహించి ,అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించే పోస్టర్‌ను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు, ఫైర్ ప్రివెన్షన్ వింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు ఆచరించాలి

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



ఎలమంచిలి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏ ఒక్క సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, సమాజంలో అసమానతలు తొల గించడానికి ఎంతగానో కృషి చేశిన మహోన్నత వ్యక్తిని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు.. డా.బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళ వారం మండలం, కొక్కిరాపల్లిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం (బాలికల) పాఠశాల నందు డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతోత్సవ కార్యక్రమాలు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, సుందరపు విజయ్ కుమార్, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్రలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వ లన చేసి డా.బి.ఆర్ అంబేద్కర్ వేడుకలు ఘనం గా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ సమాజానికి మార్గదర్శకులైన భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబే ద్కర్ ఆలోచనలను, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు.



శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ మాట్లాడు తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాదనీ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరు అంబేద్కర్ వారసులు గానే మనమందరం కూడా గుర్తుపెట్టుకోవాలన్నారు. డా.బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళుతూ, కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు విద్యార్థులు చేరుకోవాలని ఆకాంక్షించారు.

### ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులకు చేయూత..

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవ సహకార సంస్థ (ఎస్సీ కార్పొరేషన్) ద్వారా ఎస్సీ సామాజిక వర్గాల ఆర్థిక అభ్యున్నతి కోసం జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పిఎంఏజెఏవై పథకం కింద, స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి) మహిళలకు జీవనోపాధిని మెరుగుపరుచుకోవడానికి వ్యవసాయం, సేవా రంగం, సూక్ష్మ మరియు చిన్న తరహా వ్యాపారాల కోసం ఒక్కొక్కరికి రూ.50,000 రాయితీతో పాటు, యూనిట్ విలువ కనీసం రూ.1 లక్ష నుండి గరిష్టంగా రూ.3 లక్షల వరకు 83 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.1.00 కోటి నిధులను మంజూరు చేసి లబ్ధిదారులకు అందించారు.

### యువతకు నైపుణ్య శిక్షణ - భారీ వాహన డ్రైవింగ్...

?నిరుద్యోగ ఎస్సీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఎస్సీ కార్పొరేషన్, ఏపీఎస్ఆర్టీసీ సహకారంతో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాల నిర్వహణలో భాగంగా జిల్లాకు చెందిన 11 మంది అభ్యర్థులకు ఏపీఎస్ఆర్టీసీ ద్వారా 40 రోజుల పాటు భారీ మోటార్ వాహన డ్రైవింగ్ (హైవే మోటార్ వెహికల్ డ్రైవింగ్ ట్రైనింగ్) లో శిక్షణ ఇప్పించి శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు మంజూరు చేశారు. చివరగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకోగా, ప్రజా ప్రతినిధులు అధికారులు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న విందు చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, సోషల్ వెల్ఫేర్ డిడి రామానందం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్య పద్మ, ఏపీఎస్ఆర్టీసీ డి పి టి ఓ ప్రవీణ్, డిసి ఓ గ్రేసీ, దళిత నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతోత్సవం

పాడేరు,ఏప్రిల్14,ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత, నవభారత వికాసానికి దిశానిర్దేశం చేసిన ప్రపంచ మేధావి, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఏ ఎస్ ఆర్ జిల్లా పాత బస్టాండ్ లో సాంఘిక సంక్షేమ శాఖ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అత్యంత వైభవంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ నిషాంతి.టి వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తిదాత, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, సమాజంలో సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొని యాడారు. ఈ కార్యక్రమ వేడుకల్లో సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దార్, జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ, ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి. నీలకంఠ రావు, జీసిసి నెంబర్ బొర్రానాగరాజు, మాజీ ఎంపీపీ బుర్ర విజయ రాణి, లకె.పార్వతి, ఏపీసిఎస్ చైర్మన్ దాప్పొడి వెంకటరమణ, సోషల్ వెల్ఫేర్ అధికారి డివి ఎస్ ఎస్ జయలక్ష్మి, కలెక్టరేట్ సూపర్డెంట్ లక్ష్మణరావు, ల్యాండ్ ఎక్విజేషన్, గ్రీవెన్స్ సూపర్డెంట్ బాలరాజు, మైనార్టీ వెల్ఫేర్ అధికారి రహీం, డి ఎల్ పి ఓ పిఎస్ కుమార్, సమాచార శాఖ డివిజనల్ పౌర సంబంధాలు అధికారి వెంకటరావు, జిల్లా మలేరియా అధికారి,తులసి,వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా అంబేద్కర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.

## సౌరశక్తి వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలి

7వ పేజీ తరువాయి ..

పాటు విద్యుత్ ఖర్చులు గణనీయంగా తగ్గనున్నాయి. ఈ కార్యక్రమంలో విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, జిల్లా కలెక్టర్ ఎం.అభిషేక్ కుమార్, ఏపీ ఈపీడీసీఎల్ సిఎండీ ఇమ్మడి పృధ్వితేజ తదితరులు పాల్గొన్నారు. అలాగే శివాజీ పార్క్ గొడుగు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాఠశాలకు రూ.1.34 లక్షల విలువైన కంప్యూటర్లను అందజేయగా, వారికి శ్రీభరత్ అభినందనలు తెలిపారు. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసిన వాట్సన్ గ్రూప్ సంస్థను కూడా ఆయన ప్రశంసించారు. అనంతరం ఎం.పి శ్రీభరత్ మాట్లాడుతూ ఇటీవల ఎల్పీజీ సంక్షోభం తర్వాత ప్రజలు ఎలక్ట్రిక్ కుకింగ్ వైపు మొగ్గుచూపుతున్నారని తెలిపారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన కింద రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీతో పాటు దీర్ఘకాలిక ఆర్థిక లాభాలు పొంద వచ్చని వివరించారు. ప్రస్తుతం గృహ వినియోగ విద్యుత్ యూనిట్ ధర సుమారు రూ.6 ఉండగా, సోలార్ వ్యవస్థ ద్వారా ఇది సబ్సిడీ లేకుండా రూ.2.5కు, సబ్సిడీతో రూ.1.5 నుంచి రూ.2 మధ్యకు తగ్గుతుందని వివరించారు. సోలార్ వినియోగం పూర్తిగా లాభదాయకమని, దీనిపై మరింత ఆలోచన అవసరం లేదని పేర్కొన్నారు. రూఫ్‌టాప్ సోలార్‌పై పెట్టుబడి పెట్టినట్లయితే, రెండు సంవత్సరాలలోపే పెట్టుబడి తిరిగి వస్తుందని, దీర్ఘకాలంలో ఆదా సాధ్యమవుతుందని శ్రీభరత్ వెల్లడించారు.

## సూసైడ్ చేసుకునేందుకు వెళ్తున్న వ్యక్తిని అడ్డుకున్న పోలీసులు

విశాఖపట్నం, ఏప్రిల్14,ప్రభాతవార్త

ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధమైన వ్యక్తిని కంచరపాలెం పోలీసులు అడ్డుకుని ఆయన ప్రాణాల్ని కాపాడగలిగారు. మంగళవారం ఉదయం 6గంటల సమయంలో పడుము జగ్గారావు అనే వ్యక్తి తాను ఔటర్లో ఉన్నానని, రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుంటున్నాంటూ ఆయన భార్య భవానీకి వీడియో కాల్ చేసి చెప్పాడు. దీంతో భవానీ ఏడ్చుకుంటూ ఆయన్ను కాపాడేందుకు వెళ్తుంది. అదే సమయంలో కంచరపాలెం ఔట్ పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఆర్.గోవిందరావు ఆ మహిళను ఆపి విషయం తెలుసుకున్నారు. వెంటనే సీఐ రవికుమార్‌కు జరిగింది చెప్పారు. భవానీ ద్వారా జగ్గారావు ఫోన్ నంబర్ తెలుసుకుని, సాంకేతికత ఆధారంగా బాధితుడు నిల్చున్న చోటును పోలీసులు గుర్తించగలిగారు. వెంటనే ఆ రూట్మ్యాపన్ను, సెల్ టవర్ లొకేషన్ను కానిస్టేబుల్ గోవిందరావుకు పంపించారు. దీంతో భవానీని వెంటపెట్టుకుని కానిస్టేబుల్ గోవిందు తక్షణమే సంఘటన స్థలానికి చేరుకున్నారు. రైలు పట్టాలపై నించున్న జగ్గారావును తక్షణమే పక్కకి లాగి ఆయన ప్రాణాల్ని కాపాడారు. భవానీ ద్వారా వివరాలు తెలుసుకుని, వెనువెంటనే అధికారుల్ని అప్రమత్తం చేసి, జగ్గారావు ఫోన్ నంబర్ ద్వారా క్షణాల్లో రైలు పట్టాల వద్దకు చేరుకుని, ఆత్మహత్య చేసుకుందామనుకునే బాధితుడ్ని పోలీసులు కాపాడగలిగారు. అటుగా వెళ్తున్న రైలును ఆపించడం కూడా విశేషం. జగ్గారావును కాపాడి ఆయన భార్య భవానీకి అప్పగించారు. కుటుంబ తగాదాల వల్లే తానిలా చేసు కోవాల్సి వచ్చిందని జగ్గారావు చెప్పగా, పోలీస్ స్టేషన్లో వారికి కౌన్సెలింగ్ నిర్వ హిం చారు. మరెప్పుడూ అలా చేయనని జగ్గా రావుచే బౌండోవర్ చేయిం చారు. జగ్గారావు భార్య భవానీ, తల్లిని పిలిపించి మాట్లాడారు. రైలుకింద పడి ఆత్మహత్య చేసుకుందామనే వ్యక్తి ప్రాణాల్ని కాపాడిన కంచరపాలెం సీఐ, ఎసఐలతో పాటు కానిస్టేబుల్ గోవిందు చొరవను స్థానికులు కొనియాడారు.

## 39వ వార్డులో ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



విశాఖపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

జనసేన నాయకులు, శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ కొల్లి సింహాచలం ఆధ్వర్యం లో బాబా సాహెబ్ డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ జయం తిని పురస్కరించుకొని ఆ మహనీయునికి మంగళవారం 39వ వార్డులో ఘనంగా నివాళులర్పించారు. ముందుగా పద్మానగర్‌లో వున్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పద్మానగర్ అంగన్వాడీ కేంద్రంలో వున్న విద్యార్థులకు కొల్లి సింహాచలం చేతులు మీదుగా పలకలు, పుస్త కాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కింగ్ అప్పారావు, సోమేష్, దేముడు, చొక్కాకుల నారాయణ, సూరి, అనిల్, ఎల్లజీ, గణపతి, నందిని పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, PASUPULETI SATYAVATHI (OLD NAME) W/O PASUPULETI SATYANARAYANA R/O 55-1-14/4, FLAT NO. 102, JAYA RESIDENCY, DURGA NAGAR, HB COLONY, VISAKHAPATNAM, I have changed my name as MAMIDI SATYAVATHI (NEW NAME) hereafter my name is known as MAMIDI SATYAVATHI (NEW NAME).

(Ro.No.1790)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## అంబేడ్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలి




మాధవధార, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

మర్రిపాలెం అగ్నిమాపక కేంద్రంలో మంగళవారం అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు నిర్వహించారు. మర్రిపాలెం అగ్నిమాపక కేంద్రం సహాయ జిల్లా అధికారి కేవీపీ ప్రసాద్ రావు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి సిబ్బందితో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు.ఎన్నో త్యాగాలతో దేశానికి రాజ్యాంగ ఫలాలు అంచిన బాబా సాహెబ్ బీఆర్ అంబేడ్కర్‌ను స్మరించుకోవడం, ఆయన ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని కోరారు. ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ వారోత్సవాలలో భాగంగా స్కూల్స్, హాస్పిటల్స్,పెట్రోల్ బంకులు, రెసిడెన్సీల్ ప్రాంతాలు, అపార్ట్మెంట్‌లలో అగ్ని ప్రమాదాలపై, అగ్ని ప్రమాదాలు సంభవించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## రాజ్యాంగ రూపకల్పనలో కీలక భూమిక పోషించిన అంబేడ్కర్ యావత్ జాతికి ఆదర్శం

మాధవధార, ఏప్రిల్ 14, ప్రభాతవార్త




రాజ్యాంగ రూపకల్పనలో కీలక భూమిక పోషించిన అంబేడ్కర్ యావత్ జాతికి ఆదర్శమని ఉప రవాణా కమిషనర్ ఆర్సిహెచ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. మాధవ ధారలో గల ఉప రవాణా శాఖ కార్యాలయంలో మంగళవారం అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి ఆర్‌సిహెచ్ శ్రీనివాస్ సిబ్బందితో కలిసి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.సమాజంలో అణగారిన తరగతుల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమన్నారు.రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక సంస్కర్తగా ఆయన సేవలు ఎనలేనివన్నారు.ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలని పిలుపునిచ్చారు.సిబ్బంది ఉన్నారు.

## అప్పన్న కాలనీలో అంబేద్కర్ జయంతి



గాజువాక,ఏప్రిల్ 14 ప్రభాతవార్త

జీవీఎంసీ 68వ వార్డు అప్పన్న కాలనీలో బి.ఆర్. అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. మాజీ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్, ఎం.రాంబాబు తదితరులు అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు కల్పించిన అంబేద్కర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. విద్య, క్రమశిక్షణతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈటి శ్యామలరావు, జి. కోటేశ్వరరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి

మధురవాడ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త




భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు ఘనంగా నివాళులర్పించారు. 135వ జయంతి సందర్భంగా మధురవాడ జోనల్ కార్యాలయం వద్ద గల విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేశారు. అణగారిన వర్గాల్లో చైతన్యాన్ని తీసుకువచ్చిన అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికో పరిమితం కాదన్నారు. చదువుతో ఉన్నత స్థాయికి చేరవచ్చని నిరూపించి యువతకు మార్గదర్శకుడయ్యారని పేర్కొన్నారు. జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గరే గుర్నాథ్, పిల్లా వెంకట్రావు, కానూరు అచ్యుతరావు, మన్యాల సోంబాబు, చెట్టుపల్లి సన్యాసిరావు, నాగోతి సత్యనారాయణ, లొడగల అప్పారావు, నాగోతి శివాజీ, లొడగల జానకిరామ్, దాసరి శ్రీనివాస్, పోలిశెట్టి నాగేశ్వరరావు, చెట్టుపల్లి గోపీ, బోయి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయ స్వామికి సింధూర అర్చన

విశాఖపట్నం ఏప్రిల్ 14 ప్రభాతవార్త

జాతీయ రహదారి సూర్య నగర్లో వేంచేసిఉన్న శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామివారికి ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు శ్రీ పాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో సింధూర అర్చన , ప్రత్యేక పూజలు , ఘనంగా నిర్వహించారు తదుపరి వడమాల తమలపాకుల మాలతో ఉత్సవమూర్తిని అలంకరించి ధూప దీప నైవేద్య మంత్రపుష్పములు సమర్పించి విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదములు అందజేశారు . వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు ఆలయ కమిటీ సభ్యులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ స్థానికులు పరిసర ప్రాంతవాసులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. హనుమజ్జయంతి ఉత్సవాలు మే నెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు మూడు రోజులు పాటు హనుమజ్జయంతి ఉత్సవాలను ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులందరూ పాల్గొని స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించమని కోరారు.

## స్వతంత్ర నగర్‌లో ఘనంగా భారతరత్న బిఆర్ అంబేద్కర్ జయంతి

గాజువాక, ఏప్రిల్ 14,ప్రభాతవార్త



జీవీఎంసీ 76వ వార్డు స్వతంత్ర నగర్‌లో భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైకాపా నాయకులు గాలి బాబురావు, దేనిశెట్టి చిన్నారావు, రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సింహాద్రి బిసాయి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా వార్డు వైకాపా అధ్యక్షుడు మంత్రి శంకర్ నారాయణ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. కార్యక్రమంలో పైల శ్రీనివాసరావు, సత్యనారాయణ, కామేశ్వరరావు, రమేష్, ఎండా కృష్ణ, కవి, నిఖిల, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనే ధ్యేయం



గాజువాక,ఏప్రిల్ 14,ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మనుషుల్లో మహనీయుడని గాజువాక తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు కొనియాడారు. మంగళవారం గాజువాకలోని పార్టీ కార్యాలయంలో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. దేశాభివృద్ధికి అంబేద్కర్ వేసిన పునాదులే కీలకమన్నారు. గత వైకాపా ప్రభుత్వం రాజ్యాంగ విలువలను కాలరాసిందని విమర్శించారు. ప్రస్తుతం ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తోందని, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గాజువాక అభివృద్ధి చెందుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు వంగలపూడి అప్పలరాజు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో ప్రసాద వితరణ

గాజువాక,ఏప్రిల్ 14,ప్రభాతవార్త



గోడ్డువానిపాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కంచుమాంబా అమ్మవారి పండగ సందర్భంగా భక్తులకు మజ్జిగ, ప్రసాదాలను వితరణ చేశారు. విఘ్నేశ్వర శెట్టిబలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని హైకోర్టు న్యాయవాది అండిబోయిన లక్ష్మి, జిల్లా అధ్యక్షులు అండిబోయిన అప్పారావు ప్రారంభించారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులకు అసౌకర్యం కలగకుండా యువత చేసిన సేవలను వారు అభినందించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు నెల్లి గురుమూర్తి, కొండ అప్పన్న, పిల్లి అప్పలరాజు, నెల్లి అప్పలరాజు, కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ నియోజకవర్గం 36వ వార్డు పరిధిలో పిఎం సూర్యఘర్ యోజన కార్యక్రమం ప్రారంభం



విశాఖపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

పేద కుటుంబాలకు ఆర్థిక భారం లేకుండా సౌర విద్యుత్ అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రారంభించినట్లు దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఒక్కో ఇంటికి సుమారు రూ.1.20 లక్షల వ్యయంతో 2 కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ వ్యవస్థను ఉచితంగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 36 వార్డులో లబ్ధిదారులకు పి.యం. సూర్యఘర్ యుఎల్ఎ మోడ్ సూర్యఫలకాల గ్రిడ్ అనుసంధాన ప్రక్రియను ఆయనను ప్రారంభించారు. నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ మాసిపోగు మేరీ జోన్స్ రాజు, టీడీపీ అధ్యక్షులు శివయ్య, కూటమి నేతలు కుంచయ్య , సుధాకర్ , రాంబాబు , చిన్న, రమణ , మున్నా ,కుమారి ,దేవి, వాసు , రాజేష్ ,ఎలక్ట్రికల్ సిబ్బంది గాయత్రి గారు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

### -మాజీ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, గురుమూర్తి రెడ్డి

గాజువాక,ఏప్రిల్ 14,ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పెదగం ట్యాడ ఫైర్ స్టేషన్ జంక్షన్‌లో బాబు జగ్జీవన్‌రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, తిప్పల గురుమూర్తి రెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్‌లు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రెండు కళ్లలా కృషి చేశారని కొనియాడారు. 2 ఏళ్ల 11 నెలల 18 రోజుల పాటు శ్రమించి అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వల్లే నేడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఫలాలు అందుతున్నాయని పేర్కొన్నారు. మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంట్యాడ గురుమూర్తి, మర్దపూడి పరదేశి, టి.అప్పలస్వామి, వివిధ విభాగాల నాయకులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు



గాజువాక, ఏప్రిల్ 14,ప్రభాతవార్త

భారత రాజ్యాంగ రూపశిల్పి, సామాజిక న్యాయ ప్రదాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం జీవీఎంసీ 69వ వార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి 69వ వార్డు మాజీ కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి, అంబేద్కర్ యువజన సేవా సంఘం సభ్యులు కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోవింద రెడ్డి మాట్లాడుతూ దళిత సూర్యుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన అంబేద్కర్, సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఆయన అందించిన రాజ్యాంగ ఫలాలు నేడు అణగారిన వర్గాల అభివృద్ధికి మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సేవా సంఘం ప్రతినిధులు, వార్డు ప్రముఖులు స్థానికులు పాల్గొన్నారు.

## 87వ వార్డులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

గాజువాక, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను 87వ వార్డులో మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. వార్డు వైకాపా ఇంచార్జ్ బొడ్డ గోవింద్ ఆధ్వర్యంలో కణితి ఎస్సీ కాలనీ, వడ్లపూడి, లక్ష్మీపురం సెంటర్లలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు చిత్రాడ వెంకటరమణ, ప్రగడ శ్రీనివాసరావు, ముద్దపు దామోదరరావు, బొడ్డ సన్యాసిరావు, దుగ్గపు దానప్పలు, పూడి ఆనంద్, బొడ్డ వెంకటసూరి, ఎల్.ఐ.సి. నాయుడు, సబ్బవరపు ఈశ్వరరావు, పావడ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కునగరంలో అంబేద్కర్‌కు ఘన నివాళి



గాజువాక,ఏప్రిల్ 14,ప్రభాతవార్త

విశాఖ ఉక్కు కర్మాగారంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సటటక్టార్-6లోని అంబేద్కర్ పార్కులో ఉన్న ఆయన విగ్రహానికి ఆర్ఐఎన్ఎల్ డైరెక్టర్లు అరుణ్ కాంతి బాగ్చీ, రాకేష్ నందన్ సహాయ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాబాసాహెబ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని కులరహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో స్టీల్ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ యూనియన్ల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన భాజపా నేతలు

గాజువాక,ఏప్రిల్ 14,ప్రభాతవార్త



విశాఖ జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్‌ను భాజపా జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు ఆధ్వర్యంలో పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ (రివిజన్-2026)పై కలెక్టర్‌తో చర్చించారు. ప్రతి నియోజకవర్గానికి నియమితులైన బి.ఎల్.ఎ-1లను ఈ సందర్భంగా పరిచయం చేశారు. రానున్న మూడు నెలల పాటు బూత్ స్థాయిలో కొత్త ఓట్ల నమోదు, మృతుల పేర్ల తొలగింపు వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో పనిచేస్తామని వివరించారు. కార్యక్రమం లో కరణంరెడ్డి నరసింగరావు, బొత్స సురేష్, రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గంటా పిఎలు తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన పద్మనాభం టీడీపీ నాయకులు

పద్మనాభం,ఏప్రిల్ 14, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పిఏలు తీరుపై పద్మనాభం మండల టీడీపీ నాయకులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. మంగళవారం పద్మనాభం రహదారి బంగ్లాలో మండల టీడీపీ అధ్యక్షులు కె.రమణ ఆధ్వర్యంలో టీడీపీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 18 గ్రామ పంచాయతీ నాయకులు మాట్లాడుతూ గంటా పిఎ లు విజయబాబు, సత్య, సిబ్బంది తమ గ్రామ సమస్యలు చెబితే వినడం లేదని,రెండు సంవత్సరాల నుండి ఇదే తంతు జరుగుతుందని, దీంతో మండల నాయకులు నిరుత్సాహంగా ఉన్నారని వారు తీవ్రంగా మండిపడ్డారు.ఎమ్మెల్యే గంటాకు సమస్యలు చెప్పడానికి వెళితే పిఏలు అడ్డుపడుతున్నారని వారు సమావేశంలో ఆవేదన వ్యక్తం చేసారు.ఎన్నో వ్యయప్రయాసాలు పడి విశాఖపట్నం వెళ్లిన వారు పిఏలు నిర్లక్ష్యం వల్ల నిరాశతో వెనుదిరిగితున్నారని అన్నారు.అలాగే కార్యాలయాలలో తమకు ఏపనులు జరగలేదని, పండగలలో పౌరాణిక నాటకాలు, బుర్రకథలును కూడ పోలీసులు నిలుదల చేస్తున్నారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో దాము, రామరాజు, గంగరాజు, ఎర్రిబాబు,ప్రసాదు,అన్నమయ్య, పావని, ఎఎంసి డైరెక్టర్ నందిని పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఖరిపై బీసీవై పార్టీ నిప్పులు



గాజువాక,ఏప్రిల్ 14,ప్రభాతవార్త

బడుగుల సమస్యల పరిష్కారం కోసం బీసీవై పార్టీ వ్యవస్థాపకులు బోడె రామచంద్ర యాదవ్ చేపట్టిన దీక్షపై కూటమి ప్రభుత్వం మొండివైఖరి ప్రదర్శిస్తోందని ఆ పార్టీ నేతలు విమర్శించారు. మంగళవారం జింక్ గేటు వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడారు. నాలుగో రోజుకు చేరిన దీక్షపై ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని, ఎన్నికల హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లు రమణారావు యాదవ్ హెచ్చరించారు. కార్యక్రమంలో పల్లా వెంకట అప్పారావు, సీఎం బాబు తదితరులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాణానికి అంబేద్కర్ దిక్సూచి

గాజువాక, ఏప్రిల్ 14,ప్రభాతవార్త



నవభారత నిర్మాణానికి దిక్సూచిని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని భాజపా రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్, గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు కొనియాడారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా గాజువాక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ అనేక సంస్కరణలు తీసుకువచ్చారని, కుల నిర్మూలనకు ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. సామాజిక, రాజకీయ హక్కుల కోసం పోరాడిన ఆయన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం 'భారతరత్న'తో గౌరవించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాజపా నాయకులు సిరసపల్లి నూకరాజు, దీనంకొండ కృష్ణంరాజు, గుటూరు శంకరరావు, బాట శ్రీను, కొల్లి మనోహర్, జీలకర్ర రమణ, దీనంకొండ పావని తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యం

గాజువాక,ఏప్రిల్ 14,ప్రభాతవార్త

జీవీఎంసీ 62వ వార్డు దుర్గానగర్‌లో డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుక లను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వార్డు తెదేపా అధ్యక్షుడు మజ్జి మాలి నాయుడు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, న్యాయం కోసం అంబేద్కర్ చూపిన బాట అందరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐటీడీపీ వెస్ట్ అధ్యక్షుడు దుర్గారావు, శ్రీధర్, లక్ష్మి, సన్యాసిరావు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకు ఏకం కావాలి

గాజువాక,ఏప్రిల్ 14,ప్రభాతవార్త



దేశ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడమే బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఇచ్చే నిజమైన నివాళి అని సీపీఐ, డీహెచ్‌పీఎస్ నేతలు పేర్కొన్నారు. మంగళవారం మల్కాపురంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీపీఐ పశ్చిమ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు, నేత గుడాల రాంబాబు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తోందని విమర్శించారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్. సునీల్, కామేశ్వరరావు, కనకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు



గాజువాక,ఏప్రిల్ 14,ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని గాజువాకలో పారిశుధ్య కార్మికులు మంగళవారం తెల్లవారుజామునే వేడుకలు నిర్వహించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఫైర్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు మాట్లాడుతూ అంటరానితనంపై అంబేద్కర్ చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం కార్మికులు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు గొలగాని అప్పారావు, నక్క నాగరాజు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ముగిసిన అంబేడ్కర్ జయంతి బైక్ యాత్ర

గాజువాక,ఏప్రిల్ 14,ప్రభాతవార్త



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని కేవీపీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం 63వ వార్డులో భారీ బైక్ యాత్ర నిర్వహించారు. కాకర్ల లోవ వద్ద అంబేద్కర్ విగ్రహానికి కేవీపీఎస్ జిల్లా నాయకుడు కె.పెంటారావు పూలమాల వేసి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తోందని, ఐక్య పోరాటాల ద్వారానే హక్కులను కాపాడుకోగలమని పేర్కొన్నారు. ఈ యాత్ర కాకర్లలోవ నుంచి ప్రకాష్ నగర్ వరకు పలు కాలనీల మీదుగా సాగింది. కార్యక్రమంలో ప్రజానాట్య మండలి కళాకారులు అంబేద్కర్ గీతాలను ఆలపించగా, పలువురు నాయకులు నివాళులర్పించారు.

## టీడీపీ హయాంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



పద్మనాభం, ఏప్రిల్ 14,ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో మంగళవారం మండల టీడీపీ అధ్యక్షులు కె.రమణ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ జయంతి కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మనాభంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి రమణతో పాటు నాయకులు దామోదరరావు, గంగరాజు, రామరాజు, ఎర్రిబాబు, ప్రసాదు, వెంకట్రావు,లు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ప్రపంచం గర్వించదగ్గ మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రినాయుడు, పైడినాయుడు, విజయబాబు, మజ్జిశ్రీను, నాగు, సన్నిబాబు, రొబ్బు సూర్యనారాయణ, పైలశ్రీను,సన్యాసిరావు,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి కార్యక్రమం

పద్మనాభం, ఏప్రిల్ 14,ప్రభాతవార్త



పద్మనాభం గ్రామంలో మంగళవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మజ్జి వరహ వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమంను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చట్టాలపై అవగాహన పెరగాలి

### ది దళిత సేవా సేన జాతీయ అధ్యక్షులు మాధసు నగేష్

(ప్రభాతవార్త -విశాఖపట్నం)

రాజ్యాంగం, చట్టాలపై అవగాహన లేకపోతే భవిష్యత్తులో ప్రజలు తమ ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేక తీవ్ర ఇబ్బందులు పడతమని ది దళిత సేవా సేన జాతీయ అధ్యక్షులు మాధసు నగేష్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా డాబా గార్డెన్స్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన మాట్లాడుతూ 2027 నుండి చట్టాలపై అవగాహన కల్పించడమే మా సంస్థ బాధ్యతగా తీసుకుందని తెలియజేసారు. పర్మిషన్ లేని కాలేజీలు, లక్షల రూపాయలు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై పలు ఫిర్యాదులు అందటం బాధాకరమైన విషయమన్నారు. వీటిపై తక్షణమే ప్రజా ఉద్య మాన్ని చేపడుతామన్నారు. కార్పొరేట్ హాస్పిటల్స్ ఆరోగ్యశ్రీ, ఈ హెచ్ ఎస్ కార్డులను నిరాకరిస్తూ పేదలను దోచుకుంటున్నాయన్నారు. అనుమతులు లేని కాలేజీలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని మండి పడ్డారు. ది దళిత సేవా సేన జాతీయ ఉపాధ్యక్షులు మాదాసు నవీన్, రాష్ట్ర అధ్యక్షులు అల్పన రమణ, మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి మాధసు చారేంద్ర, మాల, ప్రముఖ న్యాయవాది దువ్వాడ నరేంద్ర బాబు, ప్రముఖ సంఘ సేవకర్త పురెడ్డ పైడి రెడ్డి, ది దళిత సేవా సేన కార్యకర్తలు పాల్గొన్నారు.

ong-10_ong-10.qxd 4/14/2026 11:53 PM Page 1






# గంజాయి,రౌడీషీటర్లులను ఉపేక్షించవద్దు..

**చట్టాలు అమలుకు ప్రజలే సమిధులుగా నిలవాలి... నూతన పోలీస్ స్టేషన్లు ప్రారంభోత్సవంలో... స్పీకర్ అయ్యన్న...హోమ్ మంత్రి అనిత**





గొలుగొండ ఏప్రిల్ 14, ప్రభాతవార్త

ప్రజాస్వామ్యంలో చట్టాలు సక్రమంగా అమలు జరగాలంటే ప్రజలే సమితిలుగా నిలవాలని ఆసంగీకసక్తులను ఎదుర్కోవడంలో తమ వంతు సహకారం అందించాలని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు... హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. గొలుగొండ, కృష్ణదేవిపేట లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను స్పీకర్ అయ్యన్న తో కలిసి హోం మంత్రి అనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా విసిటింగ్ రిజిస్టర్ లో మొదటి సంతకంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు లిఖించారు. గోల్కొండ పోలీస్ స్టేషన్ ప్రారంభం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధినాతన సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చిన నూతన పోలీస్ స్టేషన్లు మరింత సేవలు అందిస్తాయని అన్నారు. సమాజంలో ప్రస్తుతం యువత ఎక్కువగా చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని, గంజాయి మత్తుమందులు అక్రమ తారలింపులో వస్తున్న అక్రమ సంపాదనకు అలవాటు పడుతున్నారన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలు ఏం చేస్తున్నారో ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలన్నారు. గంజాయి అక్రమ రవాణా ఎక్కువ అవుతుందని గొలుగొండ మండలంలో కొన్ని గ్రామాలు ఇదే పనిలో నిమగ్నమై ఉన్నాయన్నారు. అలాగే అక్రమ రవాణా, రౌడి ఇలిగా వ్యవహరించే వారిపై ఏ పార్టీ అయినా వెనికాడకుండా తగిన చర్యలు తీసుకొని శిక్ష అర్హులు చేయాల్సిన బాధ్యత వ్యవస్థతోపాటు పోలీసులపై ఉందన్నారు. అలాగే లింగంపేట తాగునీటి పథకం చుట్టూ చెత్త చేరుకొని పేరుకుపోయి ఉందని, అక్కడ నుంచే మండలంలో అన్ని గ్రామాలకు భారీ మంచినీటి పథకం ద్వారా తాగునీరు అందిస్తున్నారని అధికారులు ఏం చేస్తున్నారో తెలియదు అన్న ప్రశ్న తలెత్తుతుందన్నారు. ఇలా అయితే ప్రజా ఆరోగ్యం ఏమవుతుందని స్థానిక అధికారులను ప్రశ్నించారు. అనంతరం హోం మినిస్టర్ అనిత మాట్లాడుతూ హోం శాఖ ద్వారా ప్రస్తుతం అనేక చట్టాలను తీసుకువచ్చి అమలు చేస్తున్నామని శక్తి యాప్ ద్వారా మహిళలకు సంపూర్ణ రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. గొలుగొండ నాతవరం మండలాల్లో నిర్మించిన మూడు పోలీస్స్టేషన్లకు 7: 50కోట్లు నిధులు ఖర్చు చేసినట్లు హోం మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా, అనకాపల్లి డి. ఎస్. పి శ్రావణి, నర్సీపట్నం డి. ఎస్. పి శ్రీనివాసరావు, సిఐ రేవతమ్మ, ఎస్ఐలు పి రామారావు, రిషికేశ్వరరావు, ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు, తహసిల్దార్ కాకర నూకరాజు,కూటమి నాయకులు జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాను సూర్య చంద్ర, బిజెపి నాయకులు గాదె శ్రీనివాసరావు, టిడిపి నాయకులు చిటికెలు తారక వేణుగోపాల్, అడిగర్ల అప్పలనాయుడు, చిటికెల సాంబమూర్తి, ఆధపరెడ్డి గోపాలకృష్ణ, కొల్లి సత్యనారాయణ, కొల్లి రాంబాబు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్, పారేపల్లి నాగేశ్వరరావు

## వాడవాడలా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**అనకాపల్లి ఏప్రిల్ 14 :(ప్రభాతవార్త)**



రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు స్థానిక నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు నెరవేర్చేలా కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారాపురెడ్డి పరమేశ్వర రావు, బీజేపీ నాయకులు వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావులు పేర్కొన్నారు. నాలుగు రోడ్ల కూడలిలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించేలా రాజ్యాంగాన్ని రూపొందించిన నేతగా అభివర్ణించారు. స్థానిక అంబేద్కర్ నగర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ సామాజిక సంస్కర్త, విద్యావేత్త, ఆర్థిక నిపుణుడు, అంబేద్కర్ ను కులం ఆధారిత రిజర్వేషన్ అంశానికి పరిమిత చేయడం శోచ నీయమని నాగ జగదీష్ అన్నారు. 80 వ వార్డు అంబేద్కర్ నగర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు వార్డు ఇంచార్జ్ కె ఎం నాయుడు అధ్యక్ష న అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిలు గా జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ , నియోజవర్గ సమన్వయ కర్త మలసాల భరత్ కుమార్ , మాజీ ఎంపీ సత్యవతి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అర్పించారు. డా.సిద్ధార్థ్, జ్ఞాన్ దీప్ ఆధ్వర్యంలో జరిగిన వాలీ బాల్ పోటీల విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామ రాజు . దండా సిద్ధార్థ్, దండా కొణతాల మురళి, వార్డు ఇంచార్జ్ లు జాజుల రమేష్, కోరుకొండ రాఘవ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి పనుల్లో శ్రామికులు జాగ్రత్తలు తీసుకోవాలి

**మాకవరపాలెం ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



ఉపాధి పనుల్లో పనిచేసే శ్రామికులు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా ఉండాలని డుమా పిడి సి.హెచ్, నిర్మలాదేవి సూచించారు. ఈమేరకు మంగళవారం మండలంలోని కొండల అగ్రహారం ఎర్ర చెరువులో పనిచేస్తున్న ఉపాధి శ్రామికులను కలిసి వారితో ముచ్చటించారు. సందర్భంగా డుమా పీడీ శ్రామికుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి ఎండ తీవ్రత అధికంగా ఉందని ఉష్ణోగ్రతలు అధికమవుతున్న తరుణంలో శ్రామికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. పనులు చేసే ప్రదేశంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలని తన సిబ్బందికి ఆదేశించారు. నూతన విధానంలో భాగంగా ప్రతి కుటుంబానికి 125 రోజులు పని దినాలు కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎలమంచిలి ఏ.పీ.డి, డి.ఎరకయ్య నర్సీపట్నం ఏపీడి, చిన్నారావు, మాకవరపాలెం ఏపీవో కాశి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ దేవుడు, టెక్నికల్ అసిస్టెంట్ ఈశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## మాకవరపాలెంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**మాకవరపాలెం ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**



మాకవరపాలెం మండలంలో ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని మండల సముదాయంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పిఎసిఎస్ పర్సనల్ ఛార్జ్ శీరంరెడ్డి వెంకట చినబాబు, టిడిపి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. సువిశాల భారతదేశానికి అతిపెద్ద రాజ్యాంగాన్ని లిఖించేందుకు బాధ్యత తీసుకున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భావితరాలకు ఆదర్శంగా నిలుస్తారని టిడిపి నాయకులు కొనియాడారు.కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు లాలం రాము, పోతల రాంబాబు,రుత్తల నాని, సిద్ధ బత్తుల శ్రీను, దుబాసి వెంకటగిరి, కోసూరు శ్రీను, వబ్బలరెడ్డి శివ, పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల బాటలో టిడిపి పయనం: ప్రగడ నాగేశ్వరరావు

**ఎలమంచిలి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



పట్టణంలోని పాత జాతీయ రహదారి దిమిలి రోడ్డు జంక్షన్ వద్ద గల డా. బి ర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన నివాళులర్పించి రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నిర్మాణంలోనే అంబేద్కర్ ఆశయాల సాధన ఉందని, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు బిఆర్ అంబేద్కర్ తనకు ఆదర్శం అనే చాటి చెప్పారని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే ఎన్టీఆర్ ప్రభోదం అంబేద్కర్ స్ఫూర్తి నుండి వచ్చిందేనని, నేషనల్ ఫ్రంట్ చైర్మన్గా ఉన్న ఎన్టీఆర్ ఉన్నప్పుడే అంబేద్కర్ కి భారతరత్న అవార్డు ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి , యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు,పట్టణ అధ్యక్షులు గొర్లి శివన్నారాయణ మూర్తి, మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు కొటారు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, ఆడారి రమణబాబు, మాజీ కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ,క్లస్టర్ ఇన్చార్జిలు బొద్దపు శ్రీనివాసరావు, కరణం రవికుమార్,దంట్ల వెంకటస్వామి,నమ్మి రమణ,దేవా నాగేంద్ర, కరెడ్ల మల్లికార్జున రావు,సేనాపతి తులసిరామ్, గొర్లె బాబురావు, భీసెట్టి చిన్నారావు, శివ పాల్గొన్నారు.

## భారతదేశానికి అంబేద్కర్ ఒక మార్గదర్శి: వైకాపా నేత "వీసం"

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



భారతదేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయుధం లాంటి వ్యక్తిని ఆ వ్యక్తి ప్రతి ఒక్క వ్యక్తికి జీవించడానికి చట్టపరమైన మార్గాలు తీసుకొచ్చారని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ,దక్షిణ నియోజకవర్గ పరిశీలకులు వీసంరామకృష్ణ అన్నారు. మంగళవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మండలంలోని పెద్ద బోధిగల్లం శివారు సీతం పాలెం గ్రామం తో పాటు నక్కపల్లి పట్టణంలోని జరిగిన పలు పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలతో పాటు మహిళా చట్టాలను రూపకల్పన చేసిన గొప్ప వ్యక్తిని, 12 గంటల పని విధానాన్ని ఎనిమిది గంటలకు తీసుకొచ్చిన వ్యక్తిని, ఈ విధంగా అనేకమైన చట్టాలను రాజ్యాంగంలో పొందుపరిచిన మహోన్నత వ్యక్తిని అన్నారు. కార్యక్రమాల్లో అంబేద్కర్ కమిటీ సభ్యులతోపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందు, మాజీ సర్పంచ్ గొర్ల నాగ అప్పలరాజు,మాజీ ఎంపీటీసీ గొణగాలరామకృష్ణ పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ జయంతి సందర్భంగా సేవా కార్యక్రమం

**(రాంబిల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త)**



రాంబిల్లి మండలం ఎన్ ఏ ఓ బి కాలనీలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు జనసేన పార్టీ ఉత్తరాంధ్ర ముఖ్య వ్యవహారాల ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్, రాంబిల్లి టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు లాలం భరత్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు, ముందుగా బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు, మీరు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను మరియు ఆలోచనలు నేటి తరం, యువత ముందుకు తీసుకెళ్లాలని కోరారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షుడు పప్పల నూకన్న దొర, పిఎసిఎస్ అధ్యక్షుడు ఎరిపల్లి చిట్టిబాబు, క్లస్టర్ ఇంచార్జ్ జల్లి ఆదిరెడ్డి, ప్రసాద్, సత్యనారాయణ, ఎరిపల్లి రాజు, చింతకాయల మల్లికార్జున్ రావు, కోదండరావ్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ నేత బి.ఆర్ అంబేద్కర్: ఎమ్మెల్యే కొణతాల

**అనకాపల్లి ఏప్రిల్ 14: (ప్రభాతవార్త)**



దేశం గర్వించదగ్గ నేత, బడుగు బలహీన వర్గాల వారి గుండెల్లో స్థిర స్థానంగా నిలిచిన నేత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా మంగళవారం శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ లో, భీముని గుమ్మం జంక్షన్ లో, విజయరామరాజుపేట ఏఎంసీ కాలనీలో, శ్రీరామ నగర్, రెల్లి వీధి లోగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, పలువురు నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు గర్వించదగినటువంటి అత్యంత పెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగం ఇచ్చిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని, ఆయన రాసిన పటిష్టమైన రాజ్యాంగంలో ప్రపంచ దేశాలే ముక్కు మీద వేలు వేసుకునే విధంగా ప్రజాస్వామ్య విలువల్ని కొనసాగిస్తూ ఇన్ని సంవత్సరాలు ప్రజాస్వామ్యంలో ఎటువంటి ఒడుదుడుకులు రాకుండా ఉన్నామంటే ఆయన కృషి ఫలితంగానే అన్నారు. ఈ సందర్భంగా నాలుగు రోడ్లు జంక్షన్లో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు, కూటమి వార్డు ఇన్చార్జిలు, కూటమి నాయకులు, మహిళలు, నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్తును ప్రారంభించిన ఎమ్మెల్యే కొణతాల

**అనకాపల్లి ఏప్రిల్ 14 (ప్రభాతవార్త)**



ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ప్రభుత్వం సౌర విద్యుత్ అందించాలని నిర్ణయించి పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ జగజీవన్ జ్యోతి యోజన పథకం క్రింద రాష్ట్రంలోని ఎస్సీ , ఎస్టీ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 20 లక్షల కనెక్షన్లకు ఉచితంగా సోలార్ విద్యుత్ అందించనున్నారని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. ఈ పథకం కింద అనకాపల్లి నియోజవర్గంలో అనకాపల్లి 82వ వార్డు విజయరామరాజుపేట, శ్రీరామ్ నగర్ కాలనీ లో తొలిసారిగా ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ను డాక్టర్ భీ ఆర్అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే కొణతాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ జగజీవన్ జ్యోతి యోజన పథకం క్రింద ప్రతి బడుగు బలహీన వర్గాలకి ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ముఖ్యంగా నూటికి నూరు శాతం సబ్సిడీ మీద ..1,50,000 రూపాయలు విలువ చేసే సోలార్ ప్యానెల్స్ ప్రతి ఒక్క ఇంటి మీద ఉండాలనే మంచి ఆలోచనతో ఈ పథకం రూపొందించినట్లు తెలిపారు. ఈ పథకం ఉపయోగించుకొని సాధ్యమైనంతవరకు అందరూ కూడా సోలార్ ప్యానెల్స్ ఉపయోగిస్తే మనకి బొగ్గు వినియోగం తగ్గి కాలుష్యం తగ్గి ప్రజలకి నాణ్యమైన విద్యుత్తు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ రాష్ట్రాన్ని దేశంలోనూ ఒక ఆదర్శవంతంగా నిలవాలని, అలాగే అనకాపల్లి నియోజకవర్గం ఆదర్శవంతంగా చేయాలని,ప్రజలందరూ ఈ అవకాశాలు సద్వినియోగపరుచుకొని ఈ సబ్సిడీ అవకాశాలు పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పిలా గోవింద సత్యనారాయణ టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు 82వ వార్డు కూటమి ఇన్చార్జులు, కూటమి నాయకులు, వీర మహిళలు, గవర్నమెంట్ ఏపీఈపీడీసీఎల్ డిఇ, ఏఈ, ఇతర అధికారులు, స్థానిక ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వీయ గణన విధానం పై అన్ని వర్గాల వారికీ అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

**అనకాపల్లి రూరల్ ఏప్రిల్14 :(ప్రభాతవార్త)**



జనగణన 2027 ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వీయ గణన విధానంపై జిల్లావ్యాప్తంగా అన్ని వర్గాల వారికీ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ తొలిసారిగా ప్రజలే స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే ఈ వినూత్న అవకాశాన్ని ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 30, 2026 వరకు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల పౌరులు నిర్ణీత గడువులోగా అనే పోర్టల్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం తరపున 15 రోజుల పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ఈ ప్రక్రియపై అవగాహన కల్పించాలని, ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, కార్మికులను భాగస్వాములను చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు సచివాలయ సిబ్బంది రోజుకు కనీసం 10 నుంచి 20 మంది ఈ స్వీయ గణనలో చేదోడువాదోడుగా నిలవాలని ఆమె సూచించారు. అలాగే సమాజంలోని ప్రముఖ వ్యక్తులు, ప్రజా ప్రతినిధులు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకుని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అయితే, ఈ స్వీయ గణన ప్రక్రియ పూర్తిగా స్వచ్ఛందమని, ఎవరిపైనా ఎటువంటి ఒత్తిడి లేదా బలవంతం చేయరాదని అలానే ఈ స్వీయ గణన లో పొందుపరచిన సమాచారం పూర్తీ సురక్షితమని కూడా ఆమె స్పష్టం చేశారు. దేశ భవిష్యత్తు ప్రణాళికలకు ఆధారమైన ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ జాతీయ స్వీయ గణన విధానం కార్యక్రమం పై జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల వారికీ అవగాహన కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ విజ్ఞప్తి చేశారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**ఎలమంచిలి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని కట్టుపాలెం గ్రామంలో బడుగు బలహీన వర్గాల నేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన వైయస్ఆర్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, వైయస్సార్సీపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ మాజీ ఎంపీపీ బోదెపు గోవింద్. ఈ కార్యక్రమంలో దూది నరసింహమూర్తి, ఏబీ ఎల్ రాజు, పందూరి గోవింద్, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సముద్రానికి విశ్రాంతి - మత్స్య సంపదకు పునర్జన్మ

**( అచ్చుతాపురం ఏప్రిల్ 14 ప్రభాతవార్త )**



అచ్చుతాపురం, ఏప్రిల్ 14: రాష్ట్రంలో మత్స్య సంపద పరిరక్షణకు కీలకమైన నిర్ణయం అమల్లోకి రానుంది. ఏప్రిల్ 15 అర్ధరాత్రి నుంచి జూన్ 14 వరకు మొత్తం 61 రోజులపాటు సముద్రంలో చేపల వేటపై సంపూర్ణ నిషేధం విధిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.ప్రకృతి చక్రంలో ఇదే సమయం చేపలు, రొయ్యలు సహా అన్ని రకాల మత్స్య సంపద గుడ్లు పెట్టి సంతానోత్పత్తి చేసుకునే కీలక దశ. ఈ కాలంలో వేటకు విరామం ఇవ్వడం ద్వారా సముద్ర జీవ వైవిధ్యం పునరుద్ధరించబడుతూ, భవిష్యత్తులో మత్స్యకారులకు సమృద్ధిగా లాభాలు చేకూరుతాయని మత్స్యశాఖ అధికారులు స్పష్టం చేశారు."ఈ 61 రోజుల నిషేధం చిన్న త్యాగమే అయినా, రేపటి పెద్ద సంపదకు బాటలు వేస్తుంది" అని అధికారులు పేర్కొన్నారు. సముద్రానికి ఇచ్చే ఈ విశ్రాంతి, మత్స్య సంపదకు నూతన జీవం పోసే ప్రకృతి యజ్ఞమని అభివర్ణించారు.

## అచ్చుతాపురంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**(అచ్చుతాపురం ఏప్రిల్ 14 ప్రభాతవార్త )**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అచ్చుతాపురం మండల కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. వైయస్సార్ సీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తట్టా రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిఐటియు మండల కన్వీనర్ అర్. రాము, నాయకుడు సోము నాయుడు మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన సేవలు అమూల్యమని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడు రాహుల్, వైస్ ఎంపీపీ అల్లంపెల్లి అప్పారావు, వైఎస్ఆర్సీపీ ఎస్సీ సెల్ సెక్రటరీ ఇరిగిలా సంతోష్, మద్దిల దుర్గాప్రసాద్, కుమార్, వెల్లబెల్లి పోలరాజు, ఉపాధ్యక్షుడు ఊస నాగరాజు, ఇరిగిలా మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు

**గొలుగొండ ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు వాడవాడల ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం ఎస్సీ కాలనీలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చిటికెల తారక వేణుగోపాల్, జిల్లా టిడిపి పార్టీ ఉపాధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు, తహసిల్దార్ కాకర నూకరాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి స్మరించారు. ఏ ఎల్ పురం లో మాజీ సర్పంచ్ లోచుల సుజాత, ఎంపీపీ గజ్జలపు మణికుమారి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు, జోగుంపేటలో దళిత సంఘాలు భారీ ఎత్తున జయంతి వేడుకలు నిర్వహించి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేశారు, చీడిగుమ్మలలో జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. కొత్త మల్లంపేట, చోద్యం, గుండుపాల,జోగుంపేట కూడలి, పప్పు సెట్టిపాలెం తోపాటు అన్ని గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి దళితవాడలో ఈ సందర్భంగా అన్నసంతర్పణ కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. దళిత సంఘాలు వివిధ పార్టీ నాయకులు అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని రాజ్యాంగం యొక్క ఉద్దేశాన్ని, అమలుపై ప్రసంగించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు చిటికెల సాంబమూర్తి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్, మాజీ సర్పంచులు ఆదపరెడ్డి గోపాలకృష్ణ, పారేపల్లి నాగేశ్వరరావు, గండేపల్లి రాము, పోతిన లావరాజు, దళిత సంఘాల నాయకులు చిట్ల చలపతి, జువ్వలదేముడు, వీరబాబు, రాజు తో పాటు ఆయా గ్రామాల దళిత సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి... ప్రత్యేక అధికారి స్వప్న

**కశింకోట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త;**



గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరగాలని అచ్చర్ల గ్రామ ప్రత్యేక అధికారి ఎం.స్వప్న అన్నారు.మంగళవారం మండలంలోని అచ్చర్ల గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేక అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం నిర్వహణ, అభివృద్ధి పనులను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల శుభ్రతను మరింత మెరుగుపర్చాలన్నారు. ప్రతి ఇంటి నుంచిచెత్తను సేకరించి డంపింగ్యార్డుకు తరలించాలన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామ సభలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల అభివృద్ధికి కార్యదర్శి, కూటమి నాయకులు సమన్వయంతో కృషి చేయాలని పేర్కొన్నారు. పన్నుల వసూలు నూటికి నూరు శాతం పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు ప్రత్యేక అధికారి స్వప్నను నయనం శెట్టి రమణారావు, దొడ్డి నాగేశ్వరరావులు సత్కరించారు.ముందుగా అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసిన నివాళులు అర్పించారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**- అంబేద్కర్కు నివాళులర్పించిన సీఐ అల్లు స్వామి నాయుడు**

**కసింకోట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త;**



కసింకోట జాతీయ రహదారి వద్ద గల అంబేద్కర్135వ జయంతి కార్యక్రమానికి కసింకోట సీఐ అల్లు సోమనాయుడు అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమం జీవీఎంసీ ఉద్యోగి శివలంక సత్యనారాయణ ఆర్థిక సహాయంతో జూనియర్ షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు గెలుపొందిన వారికి మొదటి బహుమతి 1116 రెండో పేజ్516 మూడో పేజీ 216 అంబేద్కర్ మెమొంటోలు స్వామి నాయుడు చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో శివలంక జగ్గారావు, మంత్రి అప్పారావు, దోమ్మెసి సత్య రావు, పావాడ సన్యాసిరావు, కారు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

ong-11_ong-11.qxd 4/14/2026 11:54 PM Page 1






## గ్రామసభల్లో వెల్లువెత్తిన ప్రజా సమస్యలు

**గూడెం కొత్తవీధి ఏప్రిల్ 14 (ప్రభాతవార్త)**



మండలంలోని గాలికొండ మరియు అమ్మవారిధారకొండ పంచాయతీల్లో మంగళవారం ప్రత్యేకాధికారి డా.లోకుల రమేష్ ఆధ్వర్యం లో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలపై గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అమ్మవారిధారకొండ గ్రామానికి కనీస రహదారి సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే బోడిదేవుల గ్రామానికి రోడ్డు, బ్రిడ్జి మంజూరైనప్పటికీ ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదని స్థానిక ఎంపీటీసీ అసహనం వ్యక్తం చేశారు.సప్పర్ల హైస్కూల్‌లో 250 మందికి పైగా విద్యార్థులు, 15 మంది ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ అక్కడ తీవ్రమైన మంచినీటి సమస్య వేధిస్తోందనీ. మారుమూల గ్రామాల్లో ఉపాధ్యాయులు సరిగా విధులకు రాకుండా, వాలంటీర్లతో కాలక్షేపం చేస్తున్నారని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ బుజ్జిబాబు మరియు వార్డు సభ్యులను ముర్ల సత్యవతి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సభలో పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ, కృష్ణ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు 2026 పోస్టర్ ప్రారంభోత్సవం

**పాడేరుఏప్రిల్ 14 ప్రభాతవార్త**

జిల్లా అగ్నిమాపక యంత్రాంగం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన అగ్నిమాపక సేవల శాఖ సంయుక్తంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నాయి. "అగ్ని భద్రత నేర్చుకోండి ఉత్పాదికతను పెంచుకోండి". ధ్యేయం: "సేవాయే మా కర్తవ్యం". కార్యక్రమన్ని, జిల్లా కలెక్టర్ నిషాంతి,జిల్లా ఎస్పీ మరియు ఇతర ఉన్నతాధికారుల చేతుల మీదుగా అవగాహన పోస్టర్లు మరియు కరపత్రాల విడుదల చేశారు. అగ్ని ప్రమాదాల పట్ల ప్రజల్లో చైతన్యం కల్పించే లక్ష్యంతో ఈ వారోత్సవాలను ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం పాత బస్టాండ్ అంబేద్కర్ స్టేట్యూ కూడలి వద్ద జిల్లా అగ్నిమాపక శాఖ వారు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ అగ్ని భద్రత నియమాలను పాటించడం ద్వారా ఆస్తి, ప్రాణ నష్టాలను నివారించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్ పి అమిత్ బర్దార్, జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, ఐటిడి ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ, మాజీ ఎమ్మెల్యే,ఈశ్వరి, జిల్లా ఫైర్ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నిశాంతి

**పాడేరు,ఏప్రిల్14, ప్రభాతవార్త**



వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహార్తీని తీర్చేందుకు పాడేరు పాత బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ కూడలి వద్ద పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ నిశాంతి ఉదయం రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో బాటసారులు, ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ఈ చలివేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ,, డిఎల్పిఓ పిఎస్ కుమార్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**హుకుంపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



మండలంలో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో డా బి ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్ష కార్యదర్శులు పి. సోమన్న టి క్రిష్ణరావు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. విద్యార్థులతో ప్రభుత్వ పాఠశాల నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం వద్ద చేరుకొని విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఆనంతరం బట్టి. చిన్నారావు మాస్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆదివాసి గిరిజన సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులు చినంనాయుడు,రాజ్యాంగ పీఠికను అందరిచేత చదివించారు. స్థానిక పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు అధ్యక్షత వహించారు, సభను ఉద్దేశించి రాజ్యాంగం గురించి వివరించారు.ఈ కార్యక్రమానికి టీడీపీ మండల అధ్యక్షులు శతక బుంజుబాబు వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు పాంగి అనిల్ ఎంపీటీసీ కొమ్మ రమా తెలుగుదేశం మండల మహిళా అధ్యక్షురాలు సిరగం సూర్యకాంతం వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు,ఉపాధ్యక్షులు లకే.నాగేశ్వరావు మజ్జి, గ్రామ కమిటీ అధ్యక్షుడు, దలాయి.లక్ష్మణ్, హుకుంపేట మండల పీసా ప్రధాన కార్యదర్శి జన్ని.వెంకటరమణ, గండేరు చిన్న సత్యం, మాతే అప్పలకొండ,వైఎస్ఆర్సీపీ,జనసేన నాయకులతోపాటు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రజలు విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత 135 వ జయంతి వేడుకల్లో దొన్నుదొర

**అరకులోయ, ఏప్రిల్ 14, ప్రభాత వార్త :**



బడుగు, బలహీన, హరిజన, గిరిజనులకు రాజకీయ అధికారం దక్కినప్పుడే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి నిజమైన నివాళి లభిస్తుందని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి డా. సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు అరకులోయ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో గిరిజన ఉద్యోగ, కార్మిక, కర్షక సంఘాలతో కలిసి డా. సియ్యారి దొన్ను దొర కూటమి నాయకులు అరకులోయ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ గ్రౌండ్ నుంచి అంబేద్కర్ కూడలి వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో భాగంగా అంబేద్కర్ సర్కిల్ వద్ద రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఫోటోలు పెట్టుకుంటే సరిపోదని ఆయన ఖిబోధించు, సమీకరించు, పోరాడుఖి సిద్ధాంతాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. రాజకీయ అధికారం అన్ని సమస్యలకు ఏకైక తాళం చెవి అని అందుకే బడుగు బలహీనులకు రాజ్యాధికారం వచ్చినప్పుడు ఆయనకు నిజమైన నివాళి దక్కుతుందన్నారు. అంబేద్కర్ ఒక కులానికో మతానికి సంబంధించిన వ్యక్తి కాదని అందరివాడిగా అభివర్ణించారు.

## మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్: జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు,ఏప్రిల్14, ప్రభాతవార**



అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. దేశంలో సామాజిక న్యాయం, సమాన హక్కులు, విద్యా ప్రాధాన్యత కోసం జీవితాంతం పోరాడిన అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజలందరూ అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టి సమాజంలో సమానత్వాన్ని స్థాపించేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, మాజీ సర్పంచులు పాంగి పాండురంగ స్వామి తదితరులు పాల్గొన్నారు

## డా. బి.ఆర్. అంబేద్కర్‌కు నివాళి అర్పించిన జిల్లా కలెక్టర్ నిశాంతి, ఎస్పీ అమిత్ బర్దర్

**పాడేరు,ఏప్రిల్14, ప్రభాతవార్త:**



డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టి.నిశాంతి, జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ముఖ్య అతిథులుగా హాజరై డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధికారులు అంబేద్కర్ జీవితం, సేవలు మరియు ఆయన దేశానికి చేసిన అపార కృషిని స్మరించుకున్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయ సాధకుడిగా, పీడిత వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహానేతగా నిలిచారన్నారు.. ఆయన సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే విలువలను సమాజానికి అందించారు. విద్య ద్వారానే వ్యక్తి మరియు సమాజం అభివృద్ధి సాధ్యమని విశ్వసించిన ఆయన"విద్య పొందండి, సంఘటితమవండి, పోరాడండి" అనే సందేశాన్ని అందించారు. అంబేద్కర్ మహిళా హక్కులు, కార్మిక హక్కులు, సామాజిక సమానత్వం కోసం అనేక సంస్కరణలు చేపట్టారు. ఆయన చూపిన మార్గం నేటికీ ప్రజలకు ప్రేరణగా నిలుస్తోంది. రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించడం ఆయన గొప్ప కృషిగా అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ,జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్యూరో, ఎన్ డి పీఎస్ స్పెషల్ పార్టీ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అమిత్ బర్దర్, మాట్లాడుతూ, జిల్లా ఏర్పాటు అనంతరం తొలిసారిగా జిల్లా కలెక్టర్ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించడం ఆనందంగా ఉందన్నారు. లా అండ్ ఆర్డర్ నిర్వహణలో పోలీసు శాఖపై మరింత బాధ్యతలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ టి. నిశాంతి, మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి కోసం పోలీస్ మరియు రెవెన్యూ శాఖలు పరస్పరం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. ఈ రెండు విభాగాలు కలిసికట్టుగా పనిచేస్తే జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

## ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**పాడేరు,ఏప్రిల్14, ప్రభాతవార్త:**



అల్లూరి జిల్లా పాడేరు మండలం తలారిగ్రామంలో భారత రాజ్యాంగ పితామహుడు, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా జరిగాయి. అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మసాడా ఈశ్వరరావు ,ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎగ్జామినేషన్ కమిషనర్ శశి కుమార్ కిల్లు గంగన్న అంబేద్కర్ విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలతో నివాళులు అర్పించి అంబేద్కర్ ఆశయాలను గుర్తు చేశారు గిరిజన ఉద్యోగులు, మేధావులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ కూడలిలో ఉన్న బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మసాడా ఈశ్వరరావు మాట్లాడుతూ.. "అంబేద్కర్ ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని మన దేశానికి అందించారని, ఆయన కల్పించిన హక్కుల వల్లే నేడు గిరిజన సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో సాగుతోందని" కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి, ఉమెన్స్ సెక్రెటరీ శెట్టి శాంత కుమారి, తలారిసింగి హెడ్మాస్టర్ టినాగేశ్వరరావు ,డిఎల్ఓ నాయకులు సమరెడ్డి మాణిక్యం ,కిల్లు గంగన్న పడల్, సలహాదారులు లక్కో వెంకట రమణ దొర, కె .రామ్మూర్తి నాయుడు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మినుముల ప్రసాద్రరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మఠం వెంకట్ రమణ నాయుడు,మాజీ అధ్యక్షులు కుడుముల కాంతారావు, , కోశాధికారి వి.. కొండలరావు జాయింట్ సెక్రటరీ సిహెచ్ యువరాజు సెక్రెటరీ కూడా ఈశ్వరరావు స్థానిక గిరిజన నాయకులు, ఉద్యోగ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**గూడెం కొత్తవీధి ఏప్రిల్ 14 (ప్రభాతవార్త)**



మండలంలోని సంకాడ పంచాయతీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నాయకులు, అధికారులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మరియు స్పెషల్ ఆఫీసర్ కళ్యాణ్ గారు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు, జనసేన నాయకులు ఊలం ఈశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ కు అంజలి ఘటించారు. అనంతరం టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు మాట్లాడుతూ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లోని మహూలో జన్మించిన అంబేద్కర్, అంటరానితనం నిర్మూలనకు మరియు దళిత వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రాజుబాబు, జనసేన పంచాయతీ అధ్యక్షులు ఊలం ఈశ్వరరావు, యూనిట్ ఇంచార్జ్ మామిడి చంటిబాబు, కోశాధికారి దేశగిరి సంజీవరావు, ఉపాధ్యక్షురాలు సుభద్ర, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డా.బి ఆర్ అంబేద్కర్ కుఘన నివాళి

**పాడేరు,ఏప్రిల్14, ప్రభాతవార్త:**



డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జన్మదిన వేడుకలు ఏపీఎన్జీజివో భవన్ పాడేరులో ఘనంగా నిర్వహించినట్లు ఏపీ జెఎసి అల్లూరి జిల్లా చైర్మన్ మరియు ఏపీ ఎన్జీవో అధ్యక్షులు ఎల్ రవీంద్రబాబు పాత్రుడు తెలియజేశారు. ముందుగా, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి జ్యోతిప్రజ్వలన చేసి పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలు ప్రముఖులు పాల్గొని తమ ప్రసంగాల ద్వారా అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని, ఆయన దేశానికి చేసిన సేవలను ప్రస్తావించారు. జెఎసి జిల్లా చైర్మన్ మరియు ఏపీ ఎన్జీజివో అధ్యక్షులు ఎల్ రవీంద్రబాబు పాత్రుడు మాట్లాడుతూ, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఉద్యమం, వారి కృషి మరియు సమాజంలో చేసిన అమూల్యమైన సేవలను గురించి వివరించారు. పెన్షనర్ల ఆసోషియేషన్ గౌరవ అధ్యక్షులు టి.అప్పారావు డి ఎల్ ఓ జాతీయ ప్రతినిధి ఎస్ మాణిక్యం, మాట్లాడుతూ, "అంబేద్కర్ దేశంలోని పేదరికానికి, అన్యాయానికి వ్యతిరేకంగా తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులువి. త్రినాధరావు, గిడ్డి రాజ్ కుమార్, అడిషనల్ డీ ఎం అండ్ హెచ్ ఓ డా టి ఎన్ ప్రతాప్, ఏపీ జెఎసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అండ్ ఏపీ ఎన్జీజివో అసోసియేట్ ప్రెసిడెంట్ గుల్లేలి సింహాద్రి, ఏపీ జెఎసి కో చైర్మన్ మరియు ఏ.పి.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ జగన్ మోహన్, ఏపీ జెఎసి జిల్లా కార్య నిర్వాహక సభ్యులు, గిరిజన ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు కుడుముల కాంతారావు, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాసాడ ఈశ్వరరావు, కార్యదర్శి ముఖి శేషాద్రి ఏపీ జెఎసి జిల్లా ట్రేజరర్ జి. సుబ్రహ్మణ్యం, ఏపీ జెఎసి పాడేరు సిటీ యూనిట్ అధ్యక్షులు కంబిడి సుబ్రహ్మణ్యం, ఏపీ ఎన్జీవో జిల్లా వైస్ ప్రెసిడెంట్ కుందూరు సురేష్ కుమార్, రమాబాయి సేవా సంఘం అధ్యక్షులు యం. కైలాసం, గౌరవ అధ్యక్షులు ఎస్ నాగబ్బాయి, డాక్టర్ సుధాకర్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనే మనలక్ష్యం: ఆదిత్య వర్మ:

**పాడేరు,ఏప్రిల్14, ప్రభాతవార్త:**



స్థానిక ఐటిడిఏ సమావేశ మందిరంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ ముఖ్య అతిథిగా పాల్గొని, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ భారత విజ్ఞానవేత్త ,ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. "చదువుకో, సమీకరించుకో, పోరాడు" అనే అంబేద్కర్ నినాదం నేటి తరానికి ఎంతో అవసరమని, ముఖ్యంగా గిరిజన ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి(పి వి టి జి ) వెంకటేశ్వరావు, ఐటీడీఏ పరిపాలనాధికారి హేమలత,ఇతర సిబ్బంది తదితరులు పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు.

## డా.బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం

**- ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ**

**పాడేరు,ఏప్రిల్14, ప్రభాతవార్త:**



హరిజన గిరిజనుల కోసం అలుపెరగని పోరాటం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని పాడేరు మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు. పాడేరులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి అంబేద్కర్, జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఈరోజు హరిజన, గిరిజనులు అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు పెట్టిన బిక్షేనని పేర్కొన్నారు. ఆయన అందించిన రాజ్యాంగమే నేడు అణగారిన బడుగు బలహీనులకు రక్షణగా నిలిచిందన్నారు.నివాళులు అర్పించిన వారిలో డాక్టర్ తమర్బ నరసింగరావు,వైసిపి జిల్లా అధ్యక్షురాలు కురుస పార్వతమ్మ,ఎంపిటిసి గిడ్డి విజయ లక్ష్మి,సత్యవతి, ఊర్వశి రాణి,అల్లాడ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్నఅల్లూరి జిల్లా కలెక్టర్ టి.నిశాంతి

**పాడేరు,ఏప్రిల్14, ప్రభాతవార్త:**



అల్లూరి జిల్లా కలెక్టర్ టి.నిశాంతి మంగళవారం గిరిజన ఆరాధ్య దైవం కోరికలు తీర్చే కొంగుబంగారం పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ వారి ని దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ టి.నిశాంతి కి ఆలయ కమిటీ ఆలయ సాంప్రదాయాల ప్రకారం ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ ప్రత్యేక పూజలు చేయించి ఆశీర్వచనలు అందజేశారు. ఈ కార్యక్రమానికి పాడేరు తాసిల్దార్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు ఆలయ కమిటీ సభ్యులు కిల్లు చంద్రమోహన్ కుమార్ నాయుడు లకే రత్నబయి గూడెపు సూర్య ప్రకాష్ మరియు బాకూరు పాండురాజు తదితరులు పాల్గొన్నారు. అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు పాడేరు వాస్తవ్యులు చిరికి ఉమాదేవి మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. సుదీర్ఘ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాద కార్యక్రమం స్వీకరించాటు ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి రొబ్బ ఉషారాణి, కిల్లు రమాదేవి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లుకోటి బాబునాయుడు, ఆలయ కమిటీ సభ్యులు చల్ల రామకృష్ణ బోనంగి వెంకటరమణ చిల్లు చంద్రమోహన్ కుమార్ నాయుడు గూడెపు సూర్య ప్రకాష్ లకె రత్నబయి కురస లక్ష్మయ్య జంపరంగి సత్తిబాబు మోద స్వరూప దిలీప్ కుమార్ ఏ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు

**పాడేరు,ఏప్రిల్24, ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకుని పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసన సభ్యులు+మత్స్యరాస విశ్వేశ్వర రాజు,పార్టీ నాయకులు కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు కురుస పార్వతమ్మ, మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి కూతంగి సూరిబాబు, జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్, ఎంపీటీసీ గిడ్డి విజయలక్ష్మి, మాజీ తిలీది చైర్మన్ లకే రామసత్యవతి, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు శరభ సూర్యనారాయణ, సర్పంచుల పోరం అధ్యక్షులు వనుగు బసవన్న దొర,సీనియర్ నాయకులు మోద బాబురావు, పలాసి రామారావు, కూడ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు

## డా.బి.ఆర్.అంబేడ్కర్‌కు ఘన నివాళి

**పాడేరు,ఏప్రిల్14, ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగ నిర్మాత,డా.బి ఆర్ అంబేడ్కర్ జయంతి సనందర్భంగా ఆదివాసి వికాస్.పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు.అడపా బొంజు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తన ఆరోగ్యం బాగోలేని కారణంగా తన నివాసంలో డా.బి ఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాల వేడి ఘనంగా నివాళులు అర్పించి తన దేశభక్తిని , స్వామి భక్తిని చాటుకొన్నారు. అంబేడ్కర్ కు నివాళులు అర్పించిన వారిలో రండి చిన్నయ్య ,ఆదివాసి వికాస్ పరిషత్ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యవర్గ సభ్యులు. ఎస్. కె.భాష తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**పాడేరు,ఏప్రిల్24, ప్రభాతవార్త:**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో నేడు మంగళవారం ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల ప్రాంగణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి మాట్లాడుతూ భారతీయ రాజకీయ వేత్త, సంఘసంస్కర్త అయిన , బి.ఆర్ అంబేద్కర్ జ్ఞాపకార్థంగా, ఆయన జన్మదినం అయిన ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి లేదా బీమ్ జయంతి జరుపుకుంటారని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1891లో ఏప్రిల్ 14న జన్మించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యుఏసి కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి జానకిరావు, డాక్టర్ గణేష్, జెకెసి సమన్వయకర్త జి భాస్కరరావు, కే అప్పలనాయుడు ఇవి జయలక్ష్మి రాధాకుమారి కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి

**డుంబ్రిగూడ: ఏప్రిల్: 14:( ప్రభాతవార్త)**



మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ టి. సుబ్బారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ టిఎన్టిసి ప్రధాన కార్యదర్శి ఎం స్వామి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నాయకులు, అల్లూరి యూత్ సభ్యులు యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**గూడెం కొత్తవీధి ఏప్రిల్ 14 (ప్రభాతవార్త)**



స్థానిక మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గిరి ప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప విద్యావేత్త అని, న్యాయ కోవిదుడని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీ లోత దేముడు, రాష్ట్ర పంచాయితీ రాజ్ కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు పాతూను లక్ష్మణ్ పాల్గొన్నారు. అలాగే మాజీ సర్పంచ్ కొర్ర సుభద్ర, మాజీ ఉప సర్పంచ్ కొర్ర రాంబాబు, కోఆప్షన్ సభ్యులు షేక్ దావీదు, పంచాయితీ పార్టీ అధ్యక్షులు కొర్ర నూకరాజు, సూపర్ సర్పంచ్ కొర్ర కృపా, సూపర్ ఎంపీపీ బోయిన వెంకట్, అరికట్ల అంజి, కొర్ర గౌతమ్, కొర్ర శాంతి రాజు, కొర్ర సతీష్, జగత్ తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

ong-12_ong-12.qxd 4/14/2026 11:54 PM Page 1



## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి.!

**( నక్కపల్లి,ప్రభాతవార్త)**



భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో చలపతిరావు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు మండల పరిషత్ కాంప్లెక్స్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ,అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ, జిల్లా బిజెపి నాయకులు కోసూరి శ్రీనివాసరావు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొప్పిశెట్టి హరిబాబు, నియోజకవర్గ విద్యార్థి విభాగం కన్వీనర్ ఎలమంచిలి చందు, ఎంపీటీసీ సభ్యులు గోవిందరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు వెలగా సుధాకర్, మండల పరిషత్ ఏవో దెందుకూరి సీతారామరాజు,కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన దేశానికి ఒక మణిరత్నం: "దెందుకూరి"

**(నక్కపల్లి రూరల్ /అడ్డురోడ్డు ,ప్రభాతవార్త)**




భారతదేశానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక మ ణి రత్నం లాంటి వ్యక్తిని అటువంటి వ్యక్తిని సమాజంలో ప్రతి ఒక్కరు ప్రతిరోజు నెమరు వేసుకోవాలని, అలా గుర్తుకు తెచ్చుకుంటే ఎటువంటి తప్పు చేయడానికి అవకాశం ఉండదని ,సమాజం కోసం పాటుపడడానికి అవకాశం ఉంటుందని మండల పరిషత్ ఏవో దెందుకూరి సీతారామరాజు అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా మండలంలోని వేంపాడు, కాగిత గ్రామాల్లో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచించేది ప్రతి ఒక్కరు చదువుకోవాలి అనేది ప్రధానమైన లక్ష్యంగా ఉండేదని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పోతంశెట్టి రాజేష్, ఏడిద నూక రత్నం, ఎంపీటీసీ సభ్యులు కుంచె మధు, ఆకేటి గోవిందరావు, మాజీఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు, నాగరాజు, దేవవరపు సుధ భాస్కర్, పోతంశెట్టి బాబ్జి, కల్లేపల్లి వెంకటపతి రాజు తో పాటు కాగిత, వేంపాడు గ్రామానికి చెందిన జై భీమ్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సమాజానికి డాక్టర్ బి.ఆర్ ఒక దిక్సూచి :టిడిపి నేత కొప్పిశెట్టి

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**



ఈ భారత సమాజానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దిక్సూచి లాంటి వ్యక్తిని, ఆ వ్యక్తి రాజ్యాంగాన్ని రూపకల్పన చేయకపోతే ఈనాడు భారతదేశం ఏ విధంగా ఉండేదో ఊహించుకోలేమని, అటువంటి అవకాశం ఏ ఒక్కరికి లేకుండా స్వేచ్ఛగా ప్రతి ఒక్క వ్యక్తి తన హక్కులను సాధించుకున్నట్లు భారత చట్టాలను చేస్తూ రూపకల్పన చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నక్కపల్లి పట్టణంలో ఉన్న విగ్రహానికి వెంకటేష్ తో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసంరామకృష్ణ ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ లుపూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా జై భీమ్ సభ్యులు ఘనంగాస్వాగతం పలికారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కోసూరి శ్రీనివాసరావు, పట్టణానికి చెందిన టిడిపి అధ్యక్షులు అడ్డూరి లోవరాజు, మీగడ సత్యనారాయణమూర్తి, పచ్చి పులుసు నాగేశ్వరరావు (పాము) దళిత సంఘం నాయకులు, జై భీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు..

**ఎలమంచిలి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో మాజీ మున్సిపల్ చైర్మన్, బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబెర్ శ్రీమతి పిళ్ళా రమాకుమారి అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు .అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమం లో పట్టణ పార్టీ అధ్యక్షులు బొద్దపు శివ, బీజేపీ జిల్లా ఓబిసి మోర్చా నాయకులు ఆడారి శ్రీధర్, పిట్ట దాసుబాబు, నక్క శివ శంకర్, జేజిబాబు, లక్ష్మణరావు, కనకరాజు, శేషుబాబు, నూకరాజు పాల్గొన్నారు

## పేట టిడిపి కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**పాయకరావుపేట ఏప్రిల్ 14 ప్రభాతవార్త**




రాష్ట్ర హోం విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు ఈరోజు పాయకరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంగరంగ వైభవంగా ఆయన యొక్క కీర్తిని తెలియజేసుకుంటూ కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకుంటూ జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## టిడిపి కార్యాలయంలో బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఎలమంచిలి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**



పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి , కేక్ కట్ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, ఉపాధ్యక్షులు దంట్ల వెంకటస్వామి, క్లస్టర్ ఇంచార్జి బోద్దపు రమణ, కో క్లస్టర్ కరణం రవి,యూత్ అధ్యక్షులు నమ్మి రమణ, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి దాడి రమేష్, గుర్రాలు రాము, వీశం కోటి బాబు, డి నాగేంద్ర పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**(ఎస్ రాయవరం ఏప్రిల్ 14 ప్రభాత వార్త )**



అచ్యుత్ కుమార్ఆధ్వర్యంలో ధర్మవరంఅగ్రహారం గ్రామంలో మంగళవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాన్ని పూల మాలలు వేసి నివాళులర్పించారు.సీనియర్ ఈ సందర్భంగా అచ్యుత్ కుమార్ మాట్లాడుతూ..అభ్యున్నతికి భారత రాజ్యాంగం అట్టడుగు స్థాయి ప్రజలకు సైతం న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని లిఖించిన అంబేద్కర్ తరతరాలుగా ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనతో నేటి యువత సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండాలని ఆయనఅడుగుజాడల్లోనడవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ కలిగట్ల మాణిక్యం, బిజెపి నాయకులు కోరుప్రోలు రమణ, టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు బండి నాగేశ్వరరావు,నగిరెడ్డి అప్పారావు,జనసేన మండల నాయకులు లంకా సంతోష్, జనసేన సీనియర్ నాయకులు తుంపాల రాంబాబు,గజివెల్లి గణేష్,బంగారు శ్రావణ సంధ్య,కర్రి జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగమే దేశానికి జీవనాధారం: ఎమ్మెల్యే సుందర విజయ్ కుమార్

**అచ్చుతాపురం ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



అచ్చుతాపురంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి 135 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి బలమైన పునాది అని ఎమ్మెల్యే సుందర విజయ్ కుమార్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించిన గొప్ప గ్రంథమని కొనియాడారు.

## ఘనంగా నిర్వహించిన అంబేద్కర్ విగ్రహాల వద్ద పూలమాలలు

**(రాంబిల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త)**

రాంబిల్లి మండలం మురకాడ, కుమ్మరపల్లి, రజాల ,దిమిలి గ్రామాల్లో మంగళవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి, మురకాడ ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ విగ్రహానికి ఎలమంచిలి వైసిపి ఇన్చార్జ్ ధర్మశ్రీ పూలమాలవేసి నివాళులర్పించారు, బాబాసాహెబ్ ఆశయ సాధనలో నేటి యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని కోరారు, ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు పి. కిషోర్ బాబు, బొద్దపు అప్పన్న దొర, బోదపు గోవింద్, జడ్పిటిసి నాగరాజు, సీనియర్ నాయకులు గొట్టిముక్కల శ్రీను బాబు తదితర నాయకులు మరియు గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## ఆయుర్వేదంతో ఆరోగ్యం.గునిపూడిలో ఉచిత వైద్య శిబిరం

**నక్కపల్లి/ అడ్డరోడ్డు , ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

దీర్ఘకాలిక వ్యాధుల నివారణతో పాటు, అనేక వ్యాధులు దరి చేరకుండా ఆయుర్వేద వైద్యం ఎంతో ఉపకరిస్తుందని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆయుర్వేదం మేలని పలువురు అన్నారు . మంగళవారం మండలంలోని గునిపూడి గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా ఆయర్వేద వైద్య సేవలు, కొన్ని రోగాలు రాకుండా ఎలా జాగ్రత్తపడవచ్చునో ఆయన వివరించారు. అనంతరం నిర్వహించిన వైద్య శిబిరంలో పలువురు రోగులను పరీక్షించి వారికి ఉచితంగా పలు రకాల మందులను అందజేశారు. కార్యక్రంలో మాజీ సర్పంచ్ అ యినంపూడి పేర్రాజు(బాబు), వేంపాడు పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు అయినంపూడి మణిరాజు, ఫార్మసిస్ట్ భీశెట్టి రామకృష్ణ, యోగా (టీచర్లు )శిక్షకులు డి రాంబాబు, డీఎన్ వీ. సాయి పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి

**ఎలమంచిలి, ఏప్రిల్ 14, ప్రభాతవార**

:భారతదేశం గర్వించదగ్గ వ్యక్తి బహుముఖ ప్రజ్ఞాశీలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం మీటింగ్ హాల్లో ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయ ఐక్యవేదికజిల్లా కన్వీనర్ సాంసంగ్ చక్రవర్తి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు .కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీరాజన శేషు, మండల విద్యాశాఖ అధికారి సుసర్ల సూర్య ప్రకాష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికో నాయకుడు కాదని ప్రపంచ మేధావి భారతదేశంలో అనేక సంస్కరణలు చేసిన వ్యక్తి అని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో అనేక దేశాలు రాజ్యాంగాన్ని అధ్యయనం చేసి ప్రపంచంలోనే అత్యంత రాజ్యాంగాన్ని తయారు చేసి అందరికీ సమానత్వం అందరికీ స్వేచ్ఛ కలగాలని ఉద్దేశంతోనే రాజ్యాంగాన్ని నిర్మించారని ఎంఈఓ సూర్య ప్రకాష్ అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయ మండల కన్వీనర్ బిబి రాణి, మండల నాయకులు రాజశేఖర్ నాగార్జున ప్రేమ్ నాగేశ్వరరావు నక్క శీను బాబు కవిత ధనలక్ష్మీ, ప్రసన్న కుమారి సత్యనారాయణ నీలిమ ఆనందరాజు నల్లమాటి శ్రీను ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పరారీ నిందితున్ని పట్టుకున్న ఎస్ఐ లక్ష్మణరావు

**కసింకోట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త;**

పెండింగ్ వారెంట్ అమల్లో ఉన్న పరారీ నిందితున్ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్టు కసింకోట ఎస్సై కే లక్ష్మణరావు తెలిపారు. గతంలో గంజాయి కేసులో నిందితుడిగా ఉన్న పశ్చిమ బెంగాల్లోని దాల్పేలున్ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ దేబాసిస్ గోరాయా ఈ కేసులో కోర్టు నాన్బెయిలబుల్ వారంటు ఇచ్చిన తప్పించుకుని తిరిగాడని తెలిపారు. కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు సూచనల మేరకు ఎస్సై లక్ష్మణరావు కానిస్టేబుల్స్ జి శ్రీనివాసరావు, పి. శ్రీనివాసరావు లతో కలిసి పశ్చిమబెంగాల్లో డాల్పేలూన్ గ్రామంలో నిందితుడు డిబాసిస్ గోరాయినీ అరెస్టు చేసి కోర్టులో హాజరు పరాచినట్టు లక్షణరావు తెలిపారు

## నూకాంబికని దర్శించుకున్న ఎంపీ సీఎం రమేష్ దంపతులు

**అనకాపల్లి రూరల్ ఏప్రిల్ :(ప్రభాతవార్త)**



ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు రాష్ట్ర పండుగ గుర్తింపు పొందిన అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవ స్థానంలో మాజీ మంత్రి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో కొత్త అమావాస్య రాష్ట్ర జాతర మహోత్సవ భాగంగా మంగళవారం పార్లమెంట్ సభ్యుడు సీఎం రమేష్ దంపతులు, ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ దంపతులు, ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవిందు సత్యనారాయణ దంపతులు, అమ్మవారికి దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని అమ్మవారి చిత్రపటం, ప్రసాదం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ముందుగా ఆలయ మర్యాదలతో పూర్ణకంభము మేల తాళాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, డీసీఎం ఎస్ చైర్మన్ బాలాజీ, రాష్ట్ర టిడిపి కార్యవర్గ కార్యదర్శి దాడి రత్నాకర్, బిజెపి జిల్లా అధ్యక్షులు దొరపురెడ్డి పరమేశ్వరరావు ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్ కుమార్, దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్ కుమార్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు , మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, తదితరులు పాల్గొన్నారు

## వైసీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

**నర్సీపట్నం,ఏప్రిల్ 14,ప్రభాతవార్త**



వైసీపీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్. అంబేద్కర్ జయంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెదబొడ్డేపల్లి ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు అంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, రాష్ట్ర వైసిపి కార్యదర్శి మాకిరెడ్డి బుల్లిదొర, రాష్ట్ర వైసిపి యువజన కార్యదర్శి + 50 చింతకాయ వరుణ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి సుధీర్, రాష్ట్ర మేధావుల విభాగం కార్యదర్శి వికాస్ సతీష్, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు కిల్లాడ శ్రీను, మున్సిపాలిటీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు కిరణ్, మున్సిపల్ విభాగం అధ్యక్షుడు దాడి బుజ్జి, ఆర్టీఐ విభాగం అధ్యక్షుడు మళ్ల గణేష్, మాజీ కౌన్సిలర్ బేతిరెడ్డి రత్నం, జిల్లా కమిటీ సభ్యులు గంటా లలితా, కోఆప్షన్ సభ్యులు షేక్ రోజా, వార్డు ఇన్చార్జ్ సుర్ల అప్పలనాయుడు, బేతిరెడ్డి విజయకుమార్, చీటీల రాము, కణితి అన్నపూర్ణ వాసు,కొణతాల వరలక్ష్మి, లోకవరపు శారద, శ్రీను, సత్తిబాబు నాయకులు పాల్గొన్నారు.

## భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న వారిపై మాజీ ఎమ్మెల్యే ఫిర్యాదు

**నర్సీపట్నం,ఏప్రిల్ 14,ప్రభాతవార్త**



వైసిపి నాయకుడు చింతకాయల సన్యాసిపాత్రుడు భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ ఇద్దరు టిడిపి నేతలపై నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ మంగళవారం నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తమ సొంత భూమిలో పనిచేసుకుంటూ ఉంటే పోలీసులు అడ్డగించడమే కాకుండా అట్రాసిటీ కేసులు పెట్టడం దారుణమన్నారు. అంబేద్కర్ జయంతి రోజునే సిఐ రేవతమ్మ అట్రాసిటీ కేసును దుర్వినియోగం చేశారని చెప్పారు. రూరల్ సిఐ రేవతమ్మ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పట్ల స్వామిభక్తి ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. మా నాయకుడి భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింతకాయల సన్యాసిపాత్రుడు, చింతకాయల వరుణ్, వైసీపీ మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, మాజీ కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర తదితరులు పాల్గొన్నారు

## గిరి కైలాస క్షేత్రంలో అంబేద్కర్ కు ఘన నివాళి

**పాడేరు,ఏప్రిల్14, ప్రభాతవార్త:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఘన నివాళులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ఆ మహనీయునికి ఘన నివాళులర్పించిన ఆధ్యాత్మిక సామాజిక సేవా సంఘం చైర్మన్ కొట్టగుల్లి సింహాచలం నాయుడు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక సజీవ ప్రభావశీలి సంస్కృతిక రాజకీయ దార్శనికుడు అంబేద్కర్ ఆలోచనలే ఈ దేశానికి శ్రీరామరక్ష అని ఆ మహనీయుని యొక్క మార్గదర్శకంలోనే మనమందరం నడవాలని ప్రజలకు సూచించారు. స్వేచ్ఛ స్వాతంత్రం సౌభ్రాతత్వము భావనలను దేశానికి పరిచయం చేసిన మహనీయులు, నేడు అన్ని వర్గాలకు మహిళలకు రిజర్వేషన్ల సదుపాయ కల్పనా ద్వారా సామాజిక సమానత్వానికి కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొట్టగుల్లి రమాదేవి, బాంమ్ షేప్ నిర్వాహకులు మేనక,ఈశ్వరరావు, సురేష్, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు మతం శాంతి కుమారి, కేజీర్యాణి,పెనుమాపక రవికుమార్, లకే స్వాతిరాణి,లకే పెద్దబ్బాయి,లకే భాస్కరరావు, వేణుగోపాల్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిని సందర్శించిన జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు వంతల దేవదాసు

**అరకులోయ, ఏప్రిల్ 14, ప్రభాత వార్త :**

అరకులోయ ఏరియా ఆసుపత్రిని మంగళవారం జిల్లా విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు వంతల దేవదాసు సందర్శించి అక్కడి వైద్య సేవల పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్న పలు ప్రాధాన్యమైన అవసరాలు మరియు సమస్యలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్శన సందర్భంగా ముఖ్యంగా ఆరోగ్యశ్రీ కార్డు ల లభ్యతపై ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించారు. ప్రతి అర్హత కలిగిన వ్యక్తికి ఆరోగ్యశ్రీ కార్డు అందేలా గ్రామ స్థాయి నుండి పేషెంట్ కనెక్టర్లు, పీడీఓ , ఎంపీడీఓ , గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మ్యాపింగ్ పద్ధతిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ ప్రక్రియ సక్రమంగా అమలైతే పేద గిరిజన ప్రజలకు అత్యవసర వైద్య సేవలు మరింత సులభంగా అందుతాయని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, అత్యవసర పరిస్థితుల్లో రోగులను తరలించేందుకు అవసరమైన అంబులెన్స్ సేవలు 24 గంటల పాటు షిఫ్ట్ వారీగా డ్రైవర్లు మరియు టెక్నీషియన్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రస్తుతం ఈ విషయంలో బలపరిచే చర్యలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమం లో జనసేన ఇంచార్జ్ చెట్టి చిరంజీవి, బీజేపీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి బిమిడి డొంబు నాయుడు, కార్యదర్శి స్వాబి రాంచందర్,మాజీ వార్డు సభ్యులు సహాదేవ్ , ఇంచార్జ్ హాస్పిటల్ సూపరింటెండెంట్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాల రక్షణకై పోరాటం కొనసాగిస్తాం: ఆదివాసి గిరిజన సంఘం

**అరకులోయ ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**

ప్రపంచ మేధావి భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుక మంగళవారం శరభగుడ గ్రామంలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శరభ గుడ గ్రామంలో కిలో జగనాధం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలాదేవ్ పాల్గొని మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప పోరాటయోధుడని, ఆదివాసుల రక్షణకోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచారని 5,6,9 వ షెడ్యూల్ ఆదివాసులకు రక్షణ కల్పించిందని ఆదివాసుల హక్కులు, చట్టాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కొక్కటిగా కాలరాస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన అటవీ సవరణ చట్టం అడవి నుండి ఆదివాసులకు గెంటివేస్తున్నారని, ఆదివాసీలకు 100 శాతం రిజర్వేషన్ రద్దయి 5 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ పునరుద్ధరణ చర్యలు చేపట్టలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ అమలు చేయడం లేదని, తక్షణమే 100 శాతం రిజర్వేషన్ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి నవయుగ, అదానీ, మెగా వంటి బడా కార్పోరేట్ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం కట్టబెడుతూ జీఓ నెంబర్ 2,13,51 జారీ చేశారని హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే ఆదివాసీ ప్రాంతం జల సమాధి అవుతుందని తక్షణమేహైడ్రో పవర్ ప్రాజెక్టు అక్రమ ఒప్పందం రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు సహదేవ్, ఆనంద్, ప్రసాద్ గ్రామ పెద్దలు మొంగునాయుడు , ప్రసన్న, యువకులు పాల్గొన్నారు.

## డా.బి ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

**పాడేరు,ఏప్రిల్14, ప్రభాతవార్త**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని పాడేరు మేజర్ పంచాయతీలో నవజీవన్ చైల్డ్ వెల్ఫేర్ సొసైటీలో అతి వైభవంగా అంబేద్కర్ జయంతి కార్యక్రమం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తర్వాత పిల్లలకు పుస్తకాలు మిఠాయిలతో ఆనందం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో పాడేరు ఉప సర్పంచ్ రామునాయుడు, మాజీ ఎంపీపీ వర్తన ముత్యాలమ్మ, మాజీ సర్పంచ్ పిన్నయ్య దొర, బీసీ సెల్ ప్రశాంత్, పడాల్, కొండబాబు, నవజీవన్ యాజమాన్యం పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతైన కాఫీ,మిరియాల తోటలు

**పాడేరు,ఏప్రిల్14, ప్రభాతవార్త**

పాడేరు మండలం మేజర్ పంచాయతీ గుడివాడ మరియు గుడివాడ గడ్డి కాలనీ వాస్తవులు సిల్వర్ నగర్ వెనకాల ఉన్నటువంటి కాఫీ తోటలు మరియు మిరియాల తోటలు సుమారుగా 16 ఎకరాలు మంటల్లో ఆహుతి అయింది. ప్రధానంగా గూడెపు లింగమ్మ, కూడా చిట్టి నాయుడు, కొంతలి రామ్మూర్తి నాయుడు, కొంతలి బాబురావు, గూడెపు ఉషారాణి, పలాసి చిట్టెమ్మ, వర్ధన వరలక్ష్మి, కొట్టగుల్లి రమేష్, కొట్టగుల్లి నాగేంద్ర రైతులు నష్టపోయారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు మాట్లాడుతూ ఈ రైతులందరూ న్యాయం చేసి చూడాలని సంబంధిత అధికారులతో మాట్లాడి కాఫీ డిపార్ట్మెంట్ మరియు హార్టికల్చర్ డిపార్ట్మెంట్ తెలియజేసి ఈ రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉషారాణి వార్డు నెంబర్లు వరలక్ష్మి, రమేష్, కొంతలి గంగమ్మ, మోహన్, రాంబాబు గుడివాడ గడ్డి కాలనీ గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ ఐ ని సన్మానించిన చైర్మన్ దొన్నుదొర

**అరకులోయ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**



అరకులోయ నూతన సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) టి మల్లేశ్వరరావును మంగళవారం ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ మరియు టిడిపి అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి డా సియ్యారి దొన్నుదొర ఘనంగా సత్కరించారు. అరకులోయ ఎస్సైగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన మల్లేశ్వరరావు, చైర్మన్ దొన్నుదొర ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ దొన్ను దొర నూతన ఎస్ ఐ మల్లేశ్వరరావుకు పూల బొకే అందించి స్వాగతం పలికారు. కాగా శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా విధినిర్వహణ చేస్తానని ఈ సందర్భంగా ఎస్సై చెప్పారు. అలాగే చైర్మన్ దొన్ను దొర మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చిన ముందుండాలని అన్నారు. అనంతరం అరకులోయ మండలంలో గిరిజన ప్రజల కష్టాల గురించి అనేక రకాల విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో అరకులోయ నియోజకవర్గం పి ఏ సి ఎస్ చైర్మన్ పెట్టెలి రాము, అరకులోయ మండల ప్రెసిడెంట్ లోక్కోయి మహాదేవ్, డంబ్రిగుడ మండల ప్రెసిడెంట్ కిలో ఆనంద్, మాజీ మండల ప్రెసిడెంట్ శెట్టి బాబురావు, ప్రధాన కార్యదర్శి పాంగి రాజు, మాదల మాజీ సర్పంచ్ వంతల శ్రీనివాస్, మడగడ మాజీ ఎంపిటిసి వంతల వెంకటరావు , చినలబుడు పంచాయతీ యువ నాయకుడు కిలో శ్యామ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

### : జడ్పీచైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర




**ముంచంగిపుట్టు ఏప్రిల్ 14 (ప్రభాతవార్త)**

రుగ్మతులు లేని అత్యుత్తమ భారత నిర్మాణం కోసం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జరిపిన పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దామని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర పిలుపునిచ్చారు. గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ముంచంగిపుట్టులోనూ, పెదబయలు మండల కేంద్రంలోనూ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలవేసి సుభద్ర శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం హరిజన, గిరిజన, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అభ్యుదయ భారత దేశ నిర్మాణం కోసం అంబేద్కర్ జరిపిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. చిన్నతనం నుంచి ఆయన ఎదుర్కొన్న అంటరానితనం జ్ఞాన సముపార్జన చేశాక ఎక్కడైతే అవమానాలు ఎదుర్కొన్నారో ఆ దేశానికి తొలి న్యాయశాఖ మంత్రిగా అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన ముసాయిదా కమిటీ చైర్మన్ గా వ్యవహరించడం గొప్ప అభ్యుదయ వాదానికి పోరాట పటిమకు సంకేతం అన్నారు. అవమానం ఎదుర్కొన్న చోటే రాజ్యాధికారం పొందిన అంబేద్కర్ జీవిత ఆశయం మన అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఎదుర్కొన్న ఇబ్బందులు, పడ్డ కష్టాలు, జరిపిన పోరాటం ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని అత్యుత్తమ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కోరుకున్న అభ్యుదయ సమాజం ఇప్పటికీ నిర్మాణం కాలేదని దానికోసం భవిష్యత్ తరాలు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కర్షకులు, కార్మికులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ong-9_ong-9.qxd 4/15/2026 12:37 AM Page 1



## వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి జయంతి వేడుకలు



**సంతబొమ్మాళి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

సంతబొమ్మాళి మండలం ఆకాశలకవరం పంచాయతీలో శ్రీ శ్రీ ఉమా మల్లికేశ్వర ఆలయ ప్రాంగణంలో వెలిసిన శ్రీ విఘ్నేశ్వర రామాలయం అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వామి వారి పుట్టినరోజు సందర్భంగా స్వామివారికి ఘనంగా శంకర్ గురుస్వామితో పంచామృతంతో స్నానం. సన్నిధానం గురుస్వామి కన్నయ్యచే పడిపూజా కార్యక్రమాలు భక్తులచే పూజా కార్యక్రమాలు భజన కార్యక్రమాలు నిర్వహించారు. అయ్యప్ప భక్తులతో అన్నదాన కార్యక్రమం స్వామివారి సన్నిధిలో జరిగింది. ఆలయ ధర్మకర్త శ్రీ యండయ్యా రెడ్డి కుటుంబీకులు వల్లయ్య, కృష్ణ మల్లేష్ గురుస్వామి, వసంత ఆకాశలఖవారం. సీరపువానిపేట, సుగ్గువానిపేట, గులావానిపేట గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో శ్రీకాకుళం విద్యార్థిని ప్రభంజనం



**కొత్తూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

తెలంగాణ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో శ్రీకాకుళం జిల్లాకు చెందిన విద్యార్థిని అద్భుత ప్రతిభ కనబరిచారు. ఎల్.ఎన్.పేట మండలానికి చెందిన పల్ల హాసిని, బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్ర స్థాయిలోనే ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారు. హాసిని సాధించిన ఈ అసాధారణ విజయానికి గుర్తింపుగా, ఆమె స్వగ్రామంలో ప్రముఖుల సమక్షంలో ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తూరు మండలానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త, ఎం.పి.హెచ్ డెవలపర్స్ అధినేత బామిడి రాజు హాసినిని దుశ్శాలువాతో సత్కరించి, ఆమె ఉన్నత చదువుల కోసం 20,000 రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టుదలతో శ్రమిస్తే జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పొందగలరని, హాసిని విజయం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ రమణ, గుంపు భాస్కరరావు, పద్ద లోకేష్, మాధవ మరియు గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని హాసినికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు



**ఆమదాలవలస, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త)**

వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు బెండ విమలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని గేటు సమీపంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకై మెండ విమలమ్మ సేవా సంఘం సభ్యులు ప్రతి ఏడాది చలివేంద్రం ఏర్పాటు చేసి మంచినీటితో పాటు, మజ్జిగ పంపిణీకి ముందుకు రావడం అభినంద నీయమన్నారు. ప్రధాన మెయిన్ రోడ్డులో చలివేంద్రం ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మొదలవలస రమేష్, నియోజవర్గం జనసేన ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్రావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, రాష్ట్ర కాలింగా కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, సుజాత, నూకరాజు, సరుబుజ్జిలి జనసేన మండల నాయకులు పైడి మురళీమోహన్, ఎండ భీష్మ, బోయిన సునీత, ట్రస్ట్ సభ్యులు మెండ శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కలమట మోహనరావు జన్మదిన వేడుకలు



**కొత్తూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

పాతపట్నం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కలమట మోహనరావు జన్మదిన వేడుకలు కొత్తూరు మండలం మాతల గ్రామంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఆయన కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, పెద్ద సంఖ్యలో అభిమానులు మరియు గ్రామస్తులు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యాలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది. అందరి సమక్షంలో ఆయన కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. నియోజకవర్గం నలుమూలల నుండి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ వేడుకలో కలమట కుటుంబ సభ్యులతో పాటు స్థానిక నేతలు, అభిమానులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిరిమాను ఉత్సవ ఏర్పాట్లును పరిశీలించిన సిఐ



**కోటబొమ్మాళి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

మండలం హరిశ్చంద్రపురం గ్రామంలో ఈనెల 19 నుంచి 28వ తేదీవరకు జరగనున్న గ్రామదేవత అసిరతల్లి సిరిమనోత్సవాల ఏర్పాట్లును మంగళవారం స్థానిక సిఐ కె.శ్రీనివాసరావు, ఎస్సై వి.సత్యన్నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్సవాలు జరిగిన రోజులల్లో ట్రాఫిక్, వాహన పార్కింగ్ తదితర అంశాలను గ్రామ పెద్దలను అడిగి తెలుసుకున్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తుల సంఖ్య, సిరిమాను తిరిగే రూట్ అదితర అంశాలను గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉత్సవాలు నిర్వహించుకోవాలని గ్రామస్థులకు సూచించారు.

## ప్రజల సహకారంతోనే పంచాయతీల అభివృద్ధి




**కోటబొమ్మాళి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

ప్రజల సహకారంతోనే పంచాయతీ అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర కళింగవైశ్య కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు అన్నారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా ప్రజలకు త్రాగునీరు, వీధిలైట్లు, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచటం ఇక అధికారులపైనే ఉందని ఆయన అన్నారు. ఇలాంటి గ్రామ సభలో ప్రజలు సమస్యలు తెలియజేస్తే అధికారులు ముందుకు తీసుకువెళ్ళి సమస్య పరిష్కారానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. నేను నా భార్య సుమారు 24 సంవత్సరాలు సర్పంచ్లుగా పని చేశామని మా హయాంలో ప్రతి వీధి తిరిగి సమస్యలు పరిష్కరించేవారిమని ఆయన అన్నారు. కేంద్రపౌరవిమానా యానశాఖామంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు మంత్రి అచ్చెన్నాయుడు నేరుగా నిధులు ఏర్పాటు చేయటం వల్ల గ్రామాల్లో ఎన్నడు లేని విధంగా అభి వద్ధి జరిగిందన్నారు. ఈ గ్రామ సభలో డీపీవో గోపిబాల, డీఎల్పీవో అలివేలు మంగమ్మ, పంచాయతీ ప్రత్యేక అధికారి కె.ఫణీంద్రకుమార్, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు సత్య శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దేవాది సింహాద్రి, కొత్తమ్మతల్లి పాలమండలి అధ్యక్షుడు కోరాడ గోవిందరావు, కోరాడ పెద్ద గోవింద తదితరులు పాల్గొన్నారు. అలాగే కస్తూరిపాడు పంచాయతీలో గ్రామ సభ నిర్వహించి సమస్యలను పరిష్కారానికి కషి చేస్తామని ప్రత్యేకాధికారి నారాయణరావు, పంచాయతీ కార్యదర్శి బాలక్రిష్ణలు అన్నారు.

## బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్ -జడ్పీ చైర్మన్ విజయ సాయిరాజ్



**కవిటి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

బడుగుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటూ జడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ అన్నారు. మంగళవారం కవిటి మండల పరిషత్ ఆవరణలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి విజయ సాయిరాజ్తో పాటు ఎమ్మెల్సీ నత్తు రామారావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, మనందరి ఆశాజ్యోతి అంబేద్కర్ అంటూ కొనియాడారు. అలానే మండల కేంద్రంలో పాత బస్టాండ్ నందు గల అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ఎస్సై రవివర్మ, మాజీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు, బెందాళం వెంకటేశ్వరరావు, ఎంపీడీవో హెల్త్ త్రినాథ్, గ్రామ పెద్దలు మొగలిపురి నాగేశ్వరరావు, బల్లిడి కృష్ణారావు, మాణిక్యపరంలో ఎంఈఓ ధనుంజయ మజ్జి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఐటిడిఏలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**సీతంపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

సీతంపేట ఐటిడిఏలో ఘనంగా అంబేద్కర్ 135 జయంతి ఘనంగా నిర్వహించారు. ప్రాజెక్టు ఆఫీసర్ పవార్ స్వప్నిల్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పివో మాట్లాడుతూ రాజ్యాంగ ప్రదాత దళిత గిరిజన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి నిర్వహించడం అలాగే ఆయన దేశానికి దళిత గిరిజన హరిజన వర్గాలకు చేసిన సేవలను గుర్తు చేసుకొని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏవో సునీల్, జిసిసి డివిజనల్ మేనేజర్ దాసరి కృష్ణ సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## హద్దుబంగి వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ



**సీతంపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

హద్దుబంగి వద్ద సీతంపేట ఎస్సై వై.అమ్మన్నారావు ఆధ్వర్యంలో మంగళవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవున్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని పరిమితికి మించి ప్రయాణికులను ఆటోల్లో వాహనాల్లో ఎక్కించవద్దన్నారు. వాహనాలు సంబంధించి పత్రాలు ప్రతి ఒక్కరి దగ్గర ఉంచుకోవాలన్నారు.

## ఘనంగా మేష సంక్రమణ పూజలు





**కవిటి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో గల శ్రీ చింతామణి అమ్మవారి దేవాలయ మరియు శ్రీ కాళీమాత దేవాలయం ప్రాంగణంలో మేష సంక్రమణ పూజలు ఘనంగా భక్తిశ్రద్ధలతో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య జరిగాయి. మండల కేంద్రంలో వెలసి ఉన్న శ్రీ చింతామణి అమ్మవారి దేవాలయం ప్రాంగణంలో ఉషోదయ యువజన సంఘం అమ్మవారి అభివృద్ధి కమిటీ పురజనులు ఆధ్వర్యంలో మాస సంక్రమణం పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఆరంగి మధు చింతామణి దంపతులు ప్రధాన పూజలో పాల్గొనగా వేలాది మంది మహిళలు సామూహిక కుంకుమ పూజలో పాల్గొని పూజలు చేపట్టారు. అనంతరం 2000 మంది భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. అలానే శ్రీ కాళీమాత దేవాలయం ప్రాంగణంలో అగ్నికుల క్షత్రియ యువజన సంఘం ఆధ్వర్యంలో పూజలు చేపట్టగా అనంతరం ప్రసాదం కార్యక్రమాలు జరిగాయి. ఈ పూజల్లో వేలాది మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్, జడ్పీ చైర్ పర్సన్ పిరియా విజయ సాయిరాజు, ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, మాజీ జడ్పీటీసీ బెందాళం రమేష్, మాజీ సర్పంచులు పూడి లక్ష్మణరావు, పాండవ చంద్రశేఖర్, బెందాళం వెంకటేశ్వరరావు మొదలగువారు పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కష్టాల కడలిలో గంగ పుత్రులు

**-నేటి నుంచి 61రోజులు పాటు చేపల వేట నిషేధం - వేట విరామంతో ఒడ్డుకు చేరిన బోట్లు**



**సంతబొమ్మాళి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**

సంద్రమే వారి ఆస్తి. కడలి కెరటాలే వారి నేస్తాలు. గండాలు సుడిగుండాలలో నిత్యం పయనిస్తూ జీవనోపాధి కోసం వేట సాగిస్తున్న మత్యకారులు నేడు కష్టాల కడలిలో కొట్టిమిట్టాడుతున్నారు. జీవనోపాధి కోసం కడలిని నమ్ముకున్న మత్స్యకారులు ఎన్నో కల్లోలాలను ఎదుర్కొంటున్నారు. తుఫానులతో సముద్ర అల్లకల్లోంగా మారినా ఆటుపోట్లను ఎదుర్కొని చేపల వేట కొనసాగిస్తారు. అటువంటి మత్స్యకారులు ఇప్పుడు సముద్రంలో వేటకు వెళ్లే పరిస్థితి లేదు. సముద్రంలో చేపల వేట సాగించే మత్స్యకారుల తెప్పలన్నీ ఒడ్డుకే పరిమితమయ్యాయి. నేటి నుంచి తీరంలో చేపల వేట నిషేధం అమల్లోకొచ్చింది. ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు అంటే 61 రోజుల పాటు అన్నిచోట్లా చేపలు వేటకు విరామం ఏర్పడింది. సముద్రంలో చేపల వేట కొనసాగించి కుటుంబాలను నడిపించుకు వచ్చే ప్రతి మత్స్యకారులు ఈ వేట విరామం కాలంలో ఇంటికే పరిమితం అవుతారు. తంపర, గడ్డ, చెరువులు, కెరటాలు, మొగలలో చేపలు వేట చేస్తున్న ప్రతి మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు. కేవలం లైసెన్స్ కలిగిన మర పడవలు, సంప్రదాయ తెప్పలు మీద వేట చేసిన వారికే ప్రభుత్వం వేట నిషేధం కాలానికి భృతి అందిస్తే మిగతావారి పరిస్థితి ఎలా అంటూ తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అలాగే కుట్టు పడవలో వేట చేసిన మత్స్యకారులలో ముగ్గురికే బృతి ఇస్తే మిగతా 40 మందికి ఎవరు తిండి పెడతారని ప్రశ్నిస్తున్నారు. మండలంలో భావనపాడు లింగూడు, మరువాడ, మేఘవరం, లక్కివలస, మలగాం, జగన్నాధపురం, ఉమిలాడ, వడ్డితాండ్ర, కాపుగోదాయివలస పంచాయతీలలో సుమారుగా 15 వేల మంది మత్స్యకారులు అటు వేట లేక ఇటు ఉపాధి లేక ఇంటిలో ఉండాల్సిన పరిస్థితి, మరోపక్క చేపలు గుడ్లు పెట్టి సంతతిని పెంచుకునే సమయం ఆసన్నం కావడంతో 61 రోజుల పాటు వేటపై నిషేధం విధించారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ప్రభుత్వం చెల్లించే సహాయం రేషన్ కార్డు ఉన్న ప్రతి మత్స్యకారులకు అందజేయాలని జిల్లా మత్స్యకార నాయకులు కోరుతున్నారు. చేపలు పిల్లలు పెట్టే సమయంలో వేట సాగిస్తే మత్స్య సంపద హరించుకుపోతుందన్న సదుద్దేశం తో ప్రభుత్వం రెండు నెలల పాటు వేట నిషేధం విధించింది .వేట నిషేధ కాలమును కచ్చితంగా అమలు చేయుటకై మత్స్యశాఖ,కోస్ట్ గార్డ్, కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు,నేవీ రెవెన్యూ అధికారులతో గస్తీ ఏర్పాటు చేయడమైందని, మత్స్యకారులంతా సహకరించాలని మత్స్యశాఖ అధికారులు కోరుతున్నారు. అలాగే సముద్రంలో చేపల వేట నిషేధం అమల్లో ఉన్న కాలంలో వేట సాగిస్తున్న ప్రతీ మత్స్యకారుడికి ప్రభుత్వం అందిస్తున్న భృతి అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని మత్స్యకారులు కోరుతున్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్ బాధితుని కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయం



**కవిటి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

కవిటి మండలం జగతి గ్రామానికి చెందిన నెయ్యల నారాయణ కుమారుడు రవి బ్రెయిన్ స్ట్రోక్తో శ్రీకాకుళం నందుగల ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మిక్కిలి పేదరికంతో బాధపడుతున్న అతను దాతల సహకారం కోసం ఎదురుచూస్తున్నారు. అతను ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ సంస్థ మంగళవారం జగతి గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం ఫౌండేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఇటీవల కాలంలో అబ్దుల్ కలాం ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను గ్రామస్తులు కొనియాడారు. నెయ్యల ఆర్థిక పరిస్థితి దృష్టిలో పెట్టుకొని మరిన్ని స్వచ్ఛంద సంస్థలు సేవా సంస్థలు ఉదారంగా వచ్చి సహాయం చేయాల్సిందిగా మనవి చేస్తున్నాం.

## అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**కోటబొమ్మాళి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

హఠాత్తుగా సంభవించిన అగ్నిప్రమాదాలు నివారణపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక అగ్నిమాపకాధికారి రెడ్డి కోరారు. ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు జరుగునున్న అగ్నిమాపక వారోత్సవాలను మంగళవారం ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14న ముంబాయి వాడరేవులో జరిగిన యుద్ధనౌక ప్రమాదంలో 330మంది నావికా సిబ్బందితో పాటు 63మంది అగ్నిమాపక సిబ్బంది మరణించారని, దీనికి గుర్తుగా ప్రతియేటా వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక స్టేషన్లో అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తు జెండా ఎగురవేసి నివాళులర్పించారు. అనంతరం అగ్నిమాపక కార్డులు ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలకు ఎస్బిఐ వస్తువులు బహుకరణ



**కంచిలి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సి ఎస్ ఆర్ ఫండ్స్ రూపంలో లక్ష రూపాయలు విలువైన వస్తువులు బహుకరించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సౌకర్యార్థం ఒక గ్రైండర్, 15 కుర్చీలు, ఐరన్ సెల్ఫ్ ఇన్వర్టర్ బ్యాటరీ బహుకరించారు. ఈ సందర్భంగా వారికి పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఎస్ బి ఐ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడే అన్నా క్యాంటీన్ ప్రారంభం

**పాతపట్నం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో బుధవారం అన్నా క్యాంటీన్ను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా అన్నా క్యాంటీన్ పనులను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మంగళవారం పరిశీలించారు. క్యాంటీన్ నిర్మాణం, సౌకర్యాల ఏర్పాట్లు, శుభ్రత, భద్రత వంటి అంశాలను ఆయన సమగ్రంగా తనిఖీ చేశారు. పనులు వేగవంతంగా పూర్తిచేసి సమయానికి క్యాంటీన్ ప్రారంభించేందుకు కృషి చేసిన కాంట్రాక్టర్ను ఎమ్మెల్యే అభినందించారు. అలాగే ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే గోవిందరావుతో పాటు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, అన్నా క్యాంటీన్ సిబ్బంది ఉన్నారు.

# శ్రీకాకుళం వార్త



## అంబేద్కర్ అందరివాడు



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందరివాడని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. సన్యాసిపుట్టుగ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈదుపురంలో అంగీర్ బెహరా ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. నెహ్రూ యువకేంద్రం తరపున మొక్కలను నాటారు. దళిత సంఘం నాయకులు పాల్, సంతోష్కుమార్ రథోలు బస్టాండ్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వెలుగు కార్యాలయంలో ఏపీఎం ప్రసాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ ఎస్.విశ్వనాధం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ తెలుగు యువత నాయకులు కాళ్ల జయదేవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండ శంకర్రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సెక్రటరీ జోహార్ఖాన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే కూన



**ఆమదాలవలస, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త) :**

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. మంగళవారం రామచంద్రపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు 7 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రహరీ గోడను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలకు అదనపు గదులతో పాటు ప్రహరీల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో మంచి ఆదరణ లభించిందని తెలిపారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉండటం రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు. గత వైకాపా పాలనలో విధ్వంసం తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా నెలకొల్పిన అంబేద్కర్ విగ్రహానికి ఆవిష్కరించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్రావు, రాష్ట్ర కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, జనసేన సరుబుజ్జిలి మండల నాయకులు పైడి మురళీమోహన్, ఎంపీడీవో సీపాన రామ్మోహన్ రావు, ఎంఈఓ కె.రాములు, నాయకులు ఎండ భీష్మ, కోటేశ్వరరావు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## తరుణ్రాజ్కు ప్రత్యేక గుర్తింపు



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

జిల్లా బిజెపి ట్రేడ్ సెల్ కన్వీనర్ జి.సాయి కామేష్ తనయుడు జి.తరుణ్రాజ్కు ప్రత్యేక గుర్తింపు లభించింది. కేంద్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మై భారత్ బడ్జెట్ క్విస్ట్లో దేశ వ్యాప్తంగా 1200 మంది పాల్గొనగా 200మందిని ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికైన వారిలో తరుణ్రాజ్ కూడా ఉండడం విశేషం. పలు అంశాలను సూచించారు.

## ఎఎంసి వైస్ చైర్మన్ కారు ధ్వంసం




**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

ఇచ్ఛాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దాసరి శేఖర్ కారును గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. శాంతినికేతన్ వీధిలో పార్కు చేసి ఉన్న కారు అద్దాలను సోమవారం అర్ధరాత్రి ధ్వంసం చేశారు. ఈ విషయమై పట్టణ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు శేఖర్ సోదరుడు, జనసేన నియోజకవర్గ నాయకుడు దాసరి రాజు చెప్పారు.

## పొనుగుటివలసలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**సంతకవిటి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

పొనుగుటివలసలో అంబేద్కర్ నగర్ కాలనీలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు జ్ఞానేష్ మాస్టర్, ఎచ్చెర్ల సురేష్, బొద్దూరు ఎస్సీ సెల్ అధ్యక్షుడు బైరి కృష్ణ, బైర్ల లక్ష్మణరావు అంబేద్కర్ కేవలం కొన్ని వర్గాలకు మాత్రమే కాదు ఆయన సేవలు భారతదేశం అంతటా అన్ని వర్గాల ప్రజలకు మేలుకరంగా ఉన్నాయని కొనియాడారు. ఇంకా అంబేద్కర్ ఆశయాలను అనగా నిమ్న స్థాయిలో ఉన్నటువంటి వారు బాగా చదువు కొని ఉన్నత స్థితిలో ఉండాలన్నారు. కార్యక్రమంలో పెద్దలు యందవ ఆనంద్, యందవ రాము, చిత్తారపూ భాస్కర్ రావు, కోటిపల్లి జోజిబాబు, యందవ శంకర్ రావు, యూత్ సభ్యులు అశోక్, మురళి, గణేష్, ప్రసాద్, కిషోర్, రాజు, కృష్ణ, సుధాకర్, దాలయ్య, చైతన్య యందవ కృష్ణ మొదలైన వారు పాల్గొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం నాడు అంబేద్కర్ జయంతి వేడుకలు ఆర్ఐ కృపారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి సింహాచలం పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**పాతపట్నం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**

నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో అత్యంత వైభవంగా మంగళవారం జరిపారు. స్థానిక కోర్టు కూడలి వద్దనున్న అంబేద్కర్ స్మృతి వనం దగ్గర ఎన్డీఏ కూటమి నాయకులు మరియు దళిత సంఘాలతో కలిసి అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్, ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఈ వేడుకలను నిర్వహించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జై భీమ్ అంటూ చేసిన నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వారు కాదని, ఆయన అందరివాడు మరియు ప్రపంచం గర్వించదగ్గ మేధావి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ హెచ్ వి రమణమూర్తి, ఎన్డీఏ కూటమి నాయకులు పైల బాబ్జీ, లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు, బండి రవివర్మ, నల్లి జగదీశ్వరరావు, శాసనపురి మధుబాబు, దళిత సంఘాల నాయకులు సిర్ల ప్రభాకరరావు, ఎన్ రత్నకుమార్, సంఘ ప్రతినిధులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మండలంలోని పాసిగంగుపేట గ్రామంలో మాజీ సర్పంచ్ వెంకటలక్ష్మి, సూర్యం దంపతులు ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆవిష్కరించారు.

## బడుగుల ఆశా జ్యోతి అంబేద్కర్

**సంతబొమ్మాళి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగుల ఆశాజ్యోతి మండల విద్యాశాఖ అధికారి జలుమూరు చిన్నవాడు అన్నారు. అంబేద్కర్ 135 జయంతి ఉత్సవాలు మండలంలోని దండుగోపురంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల పూర్వ విద్యార్థి సామరాజు 25,000 రూపాయల వ్యయంతో పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని మండల విద్యాధికారి జలుమూరు చిన్నవాడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిట్ట గంగన్న ఆవిష్కరించారు. అలాగే సంతబొమ్మాళి, గ్రామ సచివాలయం వద్ద, చిన్న తుంగాంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.

